ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలిన అంశాలను విశ్లేశిస్తూ మిస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SATARDAY 08TH NOVEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 218 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 08 నవంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 218 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## జూబ్లీహిల్స్‌లో ముమ్మర తనిఖీలు

### మద్యం, డబ్బు స్వాధీనం

హైదరాబాద్,నవంబర్7 జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల కోడ్ నేపథ్యంలో అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భారీగా నగదు, మద్యం పట్టుబడుతోంది. నవంబర్ 7 ఉదయం వరకు రూ. 3.3 కోట్ల నగదు ..701 లీటర్ల మద్యం సీజ్ చేశారు అధికారులు. స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ.4 లక్షల 74 వేల 322. 2 కిలోలకు పైగా గంజాయి . 0.11 గ్రాముల ఓఆఓంతో సహా మాదకద్రవ్యాలను కూడా ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. వీటి విలువ రూ.లక్షా 97 వేల 600 ఉంటుందని అధికారులు వెల్లడించారు నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనలో భాగంగా 24 కేసులు నమోదయ్యాయి.




## వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

### అది భవిష్యత్‌కు సరికొత్త భరోసా

### వందేమాతరం 150వ స్మారకోత్సవంలో ప్రధాని మోదీ

హైదరాబాద్, నవంబరు7 (అక్షరం న్యూస్) వందేమాతరం శబ్దం విన్నంతనే మనలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని ప్రధాని మోడీ అన్నారు. భవిష్యత్తుకు సరికొత్త భరోసా ఇస్తుందన్నారు. శుక్రవారం దిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో వందేమాతరం 150వ స్మారకోత్సవంలో పాల్గొన్న ప్రధాని మోదీ మాట్లాడారు. స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్ల మంది భారతీయుల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి శుక్రవారంతో 150 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గేయాన్ని నవంబరు 7, 1875న బంకించంద్ర ఛటర్జీ ఒచారు. ఈ గేయం.. తొలిసారి ఛటర్జీ

➤ మిగతా 2వ పేజీలో..

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటారా
- బంద్ పెట్టి బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తానంటే ఎలా
- విద్యార్థుల అకడమిక్ ఇయర్ లాస్‌కు ఎవరు బాధ్యులు
- ఫీజులు ఇష్టానుసారం పెంచి రియంబర్స్‌మెంట్‌పై ఒత్తిడి
- రాజకీయ పార్టీల ఉచ్చులో పడి బెదిరిస్తే ఊరుకునేది లేదు
- ప్రైవేట్ విద్యాసంస్థల తీరుపై సిఎం రేవంత్ ఘాటు హెచ్చరికలు

**హైదరాబాద్, నవంబరు7** (అక్షరం న్యూస్)

ప్రైవేటు విద్యాసంస్థల నిర్వాహకులు తమాషా చేస్తే తాటతీస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. విద్య అనేది సేవ.. వ్యాపారం కాదని స్పష్టం చేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు సేవ చేయడం లేదు.. వ్యాపారం చేస్తున్నాయని సీరియస్ అయ్యారు. శుక్రవారం గాంధీభవన్ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యార్థులకు నష్టం కలిగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఫీజు రీయంబర్స్ మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని ధ్వజమెత్తారు. కాలేజీలను బంద్ చేయించిన వారితో చర్చలు ఎలా ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఫీజురీయంబర్స్‌మెంట్‌పై ప్రైవేటు విద్యాసంస్థలు ఇటీవల బంద్‌కు పిలుపునిచ్చాయి.

ప్రభుత్వం వెంటనే ఫీజురీయంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశాయి. లేకపోతే నిరవధిక ఆందోళన చేపడతామని హెచ్చరించాయి. తెలంగాణ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో విద్యా సంస్థలను కొనసాగించడం చాలా కష్టంతో కూడుకున్నదని ప్రైవేటు విద్యాసంస్థలు



➤ మిగతా 2వ పేజీలో..

## శబరిమలకు ప్రత్యేక రైళ్లు..



**హైదరాబాద్, నవంబర్7 :** అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం శబరిమలకు ప్రత్యేక రైళ్లను దక్షిణ మధ్య రైల్వే ఏర్పాటు చేసింది. శుక్రవారం నుంచి (నవంబర్ 7) జనవరి వరకు 60 ప్రత్యేక రైళ్లను తిప్పనుంది. చర్లపల్లి, మచిలీపట్నం, నర్సాపూర్ నుంచి శబరిమల సమీప స్టేషన్ల వరకు నడుపుతుంది. శుక్రవారం నుంచి ఈ రైళ్లకు సంబంధించిన టికెట్లు రిజర్వేషన్ చేసుకునే అవకాశం ఉంది. చర్లపల్లి నుంచి కొల్లాం (రైలు నంబర్ 07107)- నవంబర్ 17, 24 తేదీల్లో, డిసెంబర్ 1, 8, 15, 22, 29 తేదీల్లో, జనవరి 5, 12, 19 తేదీల్లో చర్లపల్లి నుంచి బయల్దేరుతాయి. ఇవి మరుసటి రోజు కొల్లాం చేరుకుంటాయి. మొత్తం 10 రైళ్లను అందుబాటులో ఉంచారు. ఇవి పగిడిపల్లి, గుంటూరు, గూడూరు, రేణిగుంటలో ఆగుతాయి. కొల్లాం నుంచి చర్లపల్లి (రైలు నంబర్ 07108)- నవంబర్ 19, 26 తేదీల్లో, డిసెంబర్ 3, 10, 17, 24, 31 తేదీల్లో, జనవరి 7, 14, 21 తేదీల్లో కొల్లా నుంచి బయల్దేరుతాయి. మరుసటి రోజు చర్లపల్లి చేరుకుంటాయి. ఈ రైళ్లు రేణిగుంట, గూడూరు, గుంటూరు, పగిడిపల్లి మీదుగా వస్తాయి.

➤ మిగతా 2వ పేజీలో..

## జుబ్లీ గెలుపుపై ఎవరి ధీమా వారిదే

### సర్వేలపైనా పలు పార్టీల నజర్






**హైదరాబాద్,నవంబర్7** (అక్షరం న్యూస్): గ్రేటర్ హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి మరో వారం రోజుల్లో ఉప ఎన్నిక జరుగుతోంది. ప్రస్తుతం బరిలో ఉన్న అన్ని ప్రధాన పార్టీల్లోనూ గెలుపుపై తీవ్రమైన సస్పెన్స్ కొనసాగుతోంది. ఎవరికి వారు గెలుపు గుర్రంపై ధీమా వ్యక్తం చేస్తున్నా అంతర్గత చర్చల్లో మాత్రం ప్రత్యర్థుల ఎత్తులపై చర్చలు

➤ మిగతా 2వ పేజీలో..

## ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

- రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- బకాయిలు చెల్లించకుంటే చదువెలా సాగిస్తారు
- ప్రైవేట్ కాలేజీలకు మా మద్దతు కొనసాగిస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వెల్లడి



హైదరాబాద్, నవంబరు7 (అక్షరం న్యూస్): ఫీజు రియంబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసే కుట్రలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు అడిగితే.. ప్రైవేట్ కాలేజీ యజమాన్యాలని సీఎం రేవంత్‌రెడ్డి బ్లాక్‌మెయిల్ చేస్తారా..? అని ఫైర్ అయ్యారంటే అరథం చేసుకోవచ్చన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రతినెలా బకాయిలు చెల్లిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి మాట ఇచ్చింది నిజం కాదా..? అని ప్రశ్నించారు. బకాయిలు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చి మోసం చేసింది నిజం కాదా? అని నిలదీశారు. బకాయిలు చెల్లించకుండా కాలేజీలను మోసం చేస్తోంది నిజం కాదా? అని అన్నారు. శుక్రవారం బీజేపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోతే... మరి టోకెన్లు ఎందుకు ఇచ్చినట్లు? అని ప్రశ్నించారు. రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా ఎందుకు హామీ ఇచ్చారని నిలదీశారు. చట్టసభలో ఇచ్చిన హామీకే విలువ లేకుంటే ఇక అసెంబ్లీకి విలువ ఏముందని అడిగారు. సార్వత్రిక ఎన్నికలకు ముందే తెలంగాణ రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని రేవంత్‌రెడ్డే చెప్పారు కదా? అని గుర్తుచేశారు. ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోతే కాలేజీలు ఎలా నడవాలని నిలదీశారు బండి సంజయ్. అధ్యాపకులకు జీతాలివ్వకపోతే విద్యార్థులకు చదవు చెప్పేదెవరు..? అని అడిగారు. కాలేజీ యాజమాన్యాలపై

➤ మిగతా 2వ పేజీలో..

## సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

- ఓటర్లను బెదిరించే ధోరణిలో ప్రసంగాలు
- ఓట్లు వేయకుంటే రేషన్ కార్డులు ఇవ్వమనడం దారుణం
- మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు



**హైదరాబాద్,నవంబరు7** (అక్షరం న్యూస్):బ్లాక్ మెయిల్ చేసి జూబ్లీహిల్స్‌లో ఓట్లు వేయించుకోవాలని సిఎం రేవంత్ చూస్తున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకుంటే.. రేషన్ కార్డులు ఆగి పోతాయంటున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి అయ్య జాగీరా? రేవంత్ ఇంట్లో నుంచి ఇస్తున్నారా అంటూ ఫైర్ అయ్యారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్లాక్

➤ మిగతా 2వ పేజీలో..

## జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినయోగం

### కేంద్ర ఎన్నికల సంఘానికి బిఆర్ఎస్ ఫిర్యాదు



**న్యూఢిల్లీ,నవంబరు7** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్ సహచరులు కోడ్ ఉల్లంఘనకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ.. అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అధికార పార్టీకి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని.. ఈ నేపథ్యంలో కేంద్ర బలగాల ఆధ్వర్యంలో ఈ ఉపఎన్నికను నిర్వహించాలని ఈసీని కోరినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం ఉన్నతాధికారులతో బీఆర్ఎస్ ఎంపీలు కె.ఆర్.సురేష్ రెడ్డి, దామోదర్ రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈ ఉప ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు వ్యవహరిస్తున్న తీరును వారికి వివరించి.. ఫిర్యాదు చేశారు. అనంతరం విలేకర్లతో ఎంపీ కె.ఆర్.సురేష్ రెడ్డి మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో మహిళా

➤ మిగతా 2వ పేజీలో..

# ప్రైవేట్ విద్యాసంస్థల తాట తీస్తా

**మొదటిపేజీ తరువాయి...**

వెల్లడించాయి. ఈ నేపథ్యంలోనే ప్రైవేటు విద్యాసంస్థలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ తెలంగాణలో ఉన్నత విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌పై సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. విడతల వారీగా బకాయిలు చెల్లిస్తామన్నారు. మా హయాంలోని బకాయిలు ముందు చెల్లిస్తాం గతంలో ఉన్న బకాయిలపై చర్చిస్తామని అన్నారు. అయితే బందులతో విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడొద్దన్నారు. ఇలా చేయడం విద్యార్థులపై ప్రభావం చూపదా అని అన్నారు. బకాయిలు ఇవాళ కాకపోతే రేపు వసూలవుతాయి. కాలేజీలు బంద్ పెడితే విద్యార్థులు కోల్పోయిన సమయం తిరిగి వస్తుందా అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులకు ఇబ్బంది లేదు. అన్ని వర్గాలను సమన్వయం చేసుకుంటూ వెళ్లాలి. రాష్ట్రానికి నెలకు రూ.18వేల కోట్ల ఆదాయం వస్తోంది. జీతాలు, వడ్డీలు, ఇతర ఖర్చులు పోనూ మిగిలేది రూ.5వేల కోట్లే. ఈ ఆదాయంతో రాష్ట్రాన్ని ఎలా నడపాలో చెప్పండి. ప్రభుత్వాన్ని బ్లాక్ మెయిల్ చేస్తున్నారా? కాలేజీలను బంద్ చేయించినవారితో చర్చించేదేముంది? ఏ కాలేజీ ఎంత డొనేషన్ వసూలు చేస్తుందో నాకు తెలుసు. కాలేజీలో నిబంధనలు పాటించకపోతే ఎలా? ఇష్టానుసారం ఫీజులు పెంచుకుంటూ పోతే ఎలా? విద్య వ్యాపారం కాదు.. విద్యను సేవగా భావించాలి. రాజకీయ నేతలు అండగా ఉన్నారని విద్యార్థులతో ఆడుకోవద్దు. అడ్డగోలుగా ఫీజులు పెంచుకుని వచ్చి రీయింబర్స్‌మెంట్ అడుగుతున్నారు. కాలేజీలకు అనుమతుల విషయంలో ఎన్నో అక్రమాలు ఉన్నాయి. కాలేజీల యజమానులు ప్రభుత్వాన్నే బ్లాక్ మెయిల్ చేస్తారా? బీసీ నేత ఆర్.కృష్ణయ్య కూడా అమాయకంగా వాళ్ల ఉచ్చులో పడ్డారు. ఆర్.కృష్ణయ్య, మందకృష్ణ ముందుకొస్తే వాళ్ల చేతికే చిట్టా ఇస్తా. నాలుగు నెలలు ప్రభుత్వాన్ని మీరే నడపండని సీఎం అన్నారు.

# జుబ్లీ గెలుపుపై ఎవరి ధీమా వారిదే

**మొదటిపేజీ తరువాయి...**

వేస్తున్నారు. వారి కంటే మనం బాగా ప్రచారం చేస్తున్నామా ఎక్కడెక్కడ ? ముందు ఉన్నాం ఏ ఏ అంశాల్లో వెనుకబడి ఉన్నాం అనేదానిపై రకరకాల సర్వేలు చేస్తున్నారు. ఇప్పటివరకు జరిగిన ప్రచారాన్ని భేరీజు వేసుకుంటున్నారు. ఈ క్రమంలోని బిఆర్ఎస్ – కాంగ్రెస్ వర్గాలు సర్వేలను ఆధారం చేసుకుని గెలుపు తమది అంటూ ప్రచారం చేసుకోవడం ఒక అంశం అయితే .. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు ఆధారంగా ఆయా పార్టీలు తమ నాయకులకు పదవులు ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలిస్తూ ఉండటం విశేషం. కాంగ్రెస్ పార్టీ నుంచి మంత్రి పదవులు ఆశించిన వారు .. నామినేటెడ్ పదవులు ఆశించిన వారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో ఆ పార్టీని గెలిపించేందుకు గట్టిగా కష్టపడుతున్నారు. ఇక బిఆర్ఎస్ లోను ఇదే తరహా ప్రచారం జరుగుతోంది. పార్టీ పదవుల కోసం ఆశలు పెట్టుకున్న వారు ... వచ్చే ఎన్నికల్లో టికెట్లు ఆశిస్తున్న వారు కేసీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం .. కేటీఆర్ దగ్గర మంచి మార్కుల కోసం గట్టిగా కష్టపడుతున్నారు. ఉప ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మరి వీరిలో ఎవరి ఆశలు నెరవేరుతాయో చూడాలి.

# వ్యోమగామి శిక్షణకు ఎంపికైన నిడదవోలు యువతి

### 2029లో అంతరిక్ష యాత్రకు సిద్ధమవుతున్న కైవల్య

### ఫ్లోరిడాలో నాలుగేళ్ల పాటు కొనసాగనున్న శిక్షణ

**అమరావతి,నవంబర్ 7** ఏపీకి చెందిన ఓ యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటింది. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి, అమెరికాలో నిర్వహించే ప్రతిష్ఠాత్మక వ్యోమగామి శిక్షణకు ఎంపికైంది. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్ల పాటు కొనసాగనుంది.

## సింగరేణి ఉద్యోగుల పలు సమస్యల పరిష్కారం కొరకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌ను , డైరెక్టర్ పా ను కలిసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి అగ్రనాయకులు



హైదరాబాద్ / నవంబర్ 8 / అక్షరం న్యూస్ –: శుక్రవారం రోజున సింగరేణి భవన్లో చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ను మరియు డైరెక్టర్ (పా) ని గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులు కలిసి సింగరేణిలో నెలకొని ఉన్న పలు సమస్యల పరిష్కారం కొరకు చర్చించడం జరిగింది. అందులోభాగంగా చైర్మన్ ని మరియు డైరెక్టర్(పా)ను కలిసి పలు సమస్యలు తెలపడం జరిగింది సానుకూలంగా స్పందిస్తూ మెడికల్ బోర్డును ఈ నెల ఆఖరిలోపు పెట్టుటకు ఒప్పుకున్నారు, అని అదేవిధంగా ఇన్వాల్యుడేషన్ అయిన ఉద్యోగుల వారసులు మెడికల్ ఫిట్ అయి పోస్టింగ్ కొరకు ఎదురుచూస్తున్న 473 మంది నవ యువకులకు ఈనెల 16 తారీకున కొత్తగూడెం యందు పోస్టింగ్ ఆర్డర్స్ అందచేస్తారు అని మరియు, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్థాయి స్ట్రక్చరల్ కమిటీ సమావేశం తేదీ 10.11.25 సోమవారం రోజున మరియు జాయింట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం తేదీ: 11.11.25 మంగళవారం రోజున జరుపుటకు అంగీకరించారు అనిమరియు అన్ని కార్మికుల పెండింగ్ సమస్యలు స్ట్రక్చరల్ కమిటీ సమావేశంలో చర్చించి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు, ఈ కార్యక్రమం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజకుమార్, ముస్కే సమ్మయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీలు, తాతిదారులు పాల్గొన్నారు.

# వందేమాతరంతో ఆత్మవిశ్వాసం

**మొదటిపేజీ తరువాయి...**

రాసిన 'ఆనంద్ మఠ్' నవలలో ప్రచురితమైంది. వందేమాతరం గేయం ఒక స్వప్నం, ఒక సంకల్పం, ఒక మంత్రం అని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అది దేశమాత ఆరాధన, సాధన అని పేర్కొన్నారు. ఈ గేయం మనందరినీ పురాణ ఇతిహాసాల్లోకి తీసుకెళ్తుందని చెప్పారు. ఈ సామూహిక గేయాలాపన అద్భుత అనుభవం. ఒకే లయ, స్వరం, భావంతో గేయాలాపన హృదయాన్ని స్పందింపజేస్తుందని ప్రధాని అన్నారు. వందేమాతరం 150 ఏళ్ల స్మారకోత్సవాలు నిర్వహించుకుంటున్నామని, ఇవి దేశ ప్రజలకు ప్రేరణనిస్తాయని మోదీ అన్నారు. వందేమాతరం స్మారక స్టాంపు, నాణెం విడుదల చేశాం. ప్రతి గీతానికి ఒక మూలభావం, సందేశం ఉంటుంది. మన వందేమాతరం మూలభావం భారత్, మా భారతి అని పేర్కొన్నారు. ఇది దేశానికి ఒక ప్రార్థన లాంటిదన్నారు.. ఇది మనల్ని చరిత్రలోకి తీసుకెళుతుంది. ఇది మన భవిష్యత్తుకు ధైర్యాన్ని ఇస్తుంది. భారతీయులు సాధించలేని సంకల్పం లేదు. సాధించలేని లక్ష్యం లేదని మోడీ పేర్కొన్నారు. నవంబర్ 7 అనేది ఒక చారిత్రాత్మక రోజు అని.. వందేమాతరం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కోట్లాది మంది భారతీయుల్లో కొత్త శక్తిని ఉత్పత్తి చేస్తుందని చెప్పారు. వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఇక 1950లో భారతదేశం గణతంత్ర దేశంగా ఆవిర్భవించిన సందర్భంగా ఈ వందేమాతరం గేయాన్ని జాతీయ గేయంగా గుర్తించారు. ఇదిలా ఉంటే కేంద్ర ప్రభుత్వం ఈ 2025 సంవత్సరాన్ని 150 ఏళ్ల 'వందే మాతరం'గా పరిగణించింది. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది 2026, నవంబర్ 7 వరకు దేశవ్యాప్తంగా వందేమాతరం జాతీయ గేయం సంస్మరణోత్సవాలను జరపాలని నిర్ణయించింది.

# జూబ్లీహిల్స్‌లో అధికార దుర్వినియోగం

**మొదటిపేజీ తరువాయి...**

ఓటర్లు అధికంగా ఉన్నారని.. దాంతో అక్కడ మహిళా అధికారులను నియమించాలని సీఈసీని కోరినట్లు తెలిపారు. అలా కాకుంటే దొంగ ఓట్లు వేసే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. నవంబర్ 11వ తేదీన ఈ ఉప ఎన్నిక జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు.. తమ తమ అభ్యర్థులను రంగంలోకి దింపాయి. ఈ ఉప ఎన్నికల్లో గెలుపు కోసం ఆయా పార్టీలు పక్కా వ్యూహాత్మకంగా ముందుకు వెళు తున్నాయి. ఆ క్రమంలో అధికార పార్టీ హామీల వర్షం కురిపిస్తోంది. ఇక ప్రతిపక్షలు బీఆర్ఎస్, బీజేపీలు.. అధికార పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేదంటూ విమర్శలు గుప్పిస్తున్నాయి. దీంతో ఈ మూడు పార్టీలు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్నాయి. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఉపఎన్నికల్లో గెలుపును ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. అందుకోసం మంత్రులు, అగ్రనేతలను ఈ నియోజకవర్గంలోని డివిజన్లకు ఇన్‌ఛార్జ్‌లుగా నియమించి.. గెలుపు కోసం కృషి చేయాలని పార్టీ అధిష్ఠానం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

# ఫీజు రియంబర్స్‌మెంట్ ఎత్తేసే కుట్ర

**మొదటిపేజీ తరువాయి...**

సీఎంకు ఉన్న కోపంతో.. విద్యార్థుల జీవితాలను బలి చేయాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ఎత్తేసేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. చట్టం పేరుతో బెదిరింపులకు పాల్పడితే పాలన నడవదనే విషయాన్ని సీఎం గుర్తుంచుకోవాలని హితవు పలికారు. తక్షణమే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించి చట్టం గురించి మాట్లాడితే మంచిదని సూచించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కొనసాగిస్తారా? ఎత్తి వేస్తారా? ప్రజలకు స్పష్టం చేయాలని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించేదాకా.. విద్యార్థులు, అధ్యాపకులు, కాలేజీ యాజమాన్యాల ఆందోళనకు బీజేపీ మద్దతు కొనసాగుతుందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు



హైద్రాబాద్ / నవంబర్ 8 / అక్షరం న్యూస్ –:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఇంచార్జ్ మల్లు రవి , ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు తోపాటు టి పి సి సి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు బోరుబండ ప్రాంతంలో 366 , 368 ,369 బూత్ లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికి పర్యటిస్తూ , కార్నర్ మీటింగ్లలో పాల్గొంటూ విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు .ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు . గత పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ చేతి గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు అనంతరం స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్దిరాజు , రమేష్ ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు . మంత్రి పొంగులేటి వారిని సాదరంగా ఆహ్వానిస్తూ పార్టీ కండువా కప్పారు . ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .



# సిఎం రేవంత్‌వి బ్లాక్ మెయిల్ రాజకీయాలు

**మొదటిపేజీ తరువాయి...**

మెయిలర్ అంటూ కామెంట్స్ చేశారు. చెప్పుకోవడానికి ఏమీ లేకనే.. జూబ్లీహిల్స్‌లో రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని అన్నారు. ఓటమి భయంతో రేవంత్ రెడ్డి వ్యక్తిగత కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాక్ మెయిలర్‌కు జూబ్లీహిల్స్ ప్రజలు బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. కంటోన్మెంట్‌లో ఆరు వేల డబుల్ బెడ్రూం ఇళ్ళు ఎక్కడ అని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టి కంటోన్మెంట్‌లో గెలిచారన్నారు. రెండేళ్ళుగా అజహారుద్దీన్‌కు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. బీఆర్ఎస్ ఒత్తిడితోనే ముస్లింలకు మంత్రి పదవి.. ఎన్టీఆర్, పీజేఆర్ విగ్రహాల హామీలు అంటూ వ్యాఖ్యలు చేశారు. సినీ యాక్టర్స్‌ను జైల్లో పెట్టిన రేవంత్.. సినీ కార్మికులకు ఒంగి ఒంగి దండాలు పెడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. 2023లో పీజేఆర్ కొడుకుకు ఎందుకు టికెట్ ఇవ్వలేదని అడిగారు. కాంగ్రెస్ అరాచకం, మంత్రి పదవి ఇవ్వకపోవటంతోనే పీజేఆర్ చనిపోయారంటూ సంచలన కామెంట్స్ చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల తీర్పుతో రాష్ట్ర భవిష్యత్‌కు దశ దిశ ఏర్పడుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గం కూడా సంతృప్తిగా లేదని అన్నారు. నాలుగు కోట్ల ప్రజలు కాదు.. నలుగురు బ్రదర్స్ మాత్రమే హ్యాపీగా ఉన్నారంటూ కామెంట్స్ చేశారు. గ్యారంటీలు ఎగ్గొట్టిన అరాచక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంటూ విరుచుకుపడ్డారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలిస్తే.. మూడేళ్ళ పాటు నరకయాతన అనుభవించాల్సి ఉంటుందని తెలిపారు. వికాసానికి.. విధ్వంసానికి మధ్య జరుగుతున్న ఎన్నికల్లో ఏది కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. రేవంత్ అంటేనే బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి పారిశ్రామికవేత్తలను బెదిరించిన చరిత్ర రేవంత్ ది అని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అడుగుతోన్న కళాశాలను రేవంత్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను కేసీఆర్ కొనసాగించారని గుర్తుచేశారు. హైడ్రా విషయంలో డిప్యూటీ సీఎం భట్టి, సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారంటూ హరీష్ రావు మండిపడ్డారు.

బీఆర్ఎస్ నేతలు మర్రి జనార్ధన్ రెడ్డి, రవీందర్ రావు ఇంటిపై దాడులను మాజీ మంత్రి ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను బెదిరిస్తోందన్నారు. కాంగ్రెస్ అరాచకాలపై 20 ఫిర్యాదులు చేసినా పోలీసులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. హోంమంత్రిగా, విద్యామంత్రిగా, మున్సిపల్ మంత్రిగా.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అట్టర్ ఎ÷–లాప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రిపై రోజుకో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉత్తరాలు రాస్తున్నారని.. సొంత ప్రభుత్వంపై ముఖ్యమంత్రికి పట్టు లేదంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ హయాంలో క్రైం రేటు పెరిగిందన్నారు. కమీషన్ల కోసం కమాండ్ కంట్రోలు సెంటర్‌లో సీఎం సమీక్షలు చేస్తున్నారని మాజీమంత్రి ఆరోపించారు. బీజేపీ నుంచి 8 మంది ఎంపీలు గెలిచినా తెలంగాణకు తెచ్చింది గుండు సున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. నవీన్ యాదన్ తమ్ముడు వెంకట్ యాదవ్‌కు మూడు ఓట్లు ఉన్నాయన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అని ఆరోపించారు. ప్రధాని చెప్పిన ఆర్ఆర్ టాక్స్‌పై ఎందుకు చర్యలు లేవని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీలు కలిసి బీసీలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ఎప్పుడు వచ్చింది? ముస్లింలు ఎప్పుడు నుంచి ఉన్నారు అని నిలదీశారు. కాంగ్రెస్ లేకుంటే.. ముస్లింలు లేరన్న రేవంత్ రెడ్డి కామెంట్స్ అన్యాయమన్నారు. ముస్లింలను రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు.

## ఆటో బోల్తా ఒకరు మృతి



కరీంనగర్/చిగురుమామిడి/(అక్షరం న్యూస్)నవంబర్07

చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన మహిళా కూలీలు ఆటోలో సిద్దిపేట జిల్లా కోహెడ లో కూలి పనికి వెళ్లి, సాయంత్రం తిరిగి ముదిమాణిక్యం గ్రామానికి వస్తుండగా, కోహెడ మండలం తీగలకుంటపల్లి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడటంతో, మహిళ కూలీలు కట్ల లచ్చవ్వ (60) అక్కడికక్కడే మృతి చెందగా,ఆటో డ్రైవర్ వెంకట్, మరో నలుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. లచ్చవ్వ మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రికి పోలీసులు తరలించారు.

# వందేమాతర గీతం జాతీయవాద జ్వాలను రగిలిస్తోంది

### కేంద్ర మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ,నవంబర్7** వందేమాతరం గేయానికి 150 ఏళ్లు నిండాయి. స్వాతంత్ర్యోద్యమంలో ఆ గేయం ప్రజల్లో ఎంతో స్ఫూర్తి నింపింది. అయితే ఆ గేయం దేశ ప్రజల్లో ఇప్పటికీ నిరంతరం జాతీయవాద జ్వాలను రగిలిస్తోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు. దేశ ఐక్యత, దేశభక్తి, యువతలో ఉత్తేజానికి ఆ గేయం ఇంకా మూలంగానే ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. తన ఎక్స్ అకౌంట్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా ఓ పోస్టు చేశారు. నవంబర్ 7వ తేదీ నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7వ తేదీ వరకు వందే మాతరం ఉత్సవాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. వందేమాతర గేయం కేవలం పదాల అల్లిక కాదు అని, అది భారత దేశ అంతరాత్మను అందించిన స్వరమన్నారు. ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వందేమాతర గీతం దేశాన్ని ఐక్యంగా నిలిపిందన్నారు. స్వాతంత్ర్యోత్సవ జాగరణను బలోపేతం చేసిందన్నారు. మాతృదేశం కోసం అంకితమయ్యేలా, గర్వపడేలా, స్ఫూర్తి పొందేలా ఆ గేయం విప్లవకారుల్ని ఆకట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదితో మన జాతీయ గీతానికి 150 ఏళ్లు నిండుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ గేయాన్ని కుటుంబ సభ్యులతో కలిసి బలమైన స్వరంలో పూర్తి పాటను పాడాలని, భవిష్యత్తు తరాలకు వందేమాతర గేయం ప్రేరణగా నిలుస్తుందని అమిత్ షా తెలిపారు.

# సామూహిక వందేమాతరం గీతాలాపన లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-07 అక్షరం న్యూస్

సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ డీ.వేణు తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటీతో 150 ఏళ్లు పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి శ్రీనివాస్, సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్ జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్‌కో అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం నియామకం



పెద్దపల్లి టౌన్ నవంబర్ 07 అక్షరం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలుస్తున్న తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 1104 ట్రాన్స్‌కో కంపెనీ బాడీకి నూతన అసిస్టెంట్ సెక్రటరీగా విశ్వనాథ్ దుర్గం ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. తనపై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబా లకు,తన నియమకానికి సహకరించిన ట్రాన్స్‌కో యూనియన్ ప్రెసిడెంట్ ఎం.తులసీరామ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సి.నాగరాజు, అనుబంధ కార్యదర్శి కె.రామచంద్రం, సెక్రటరీ ఎన్.బాలకృష్ణ లకు విశ్వనాథ్ దుర్గం కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకానికి అనుగుణంగా పదవీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ యూనియన్‌కు, సంస్థకు మంచి పేరు తీసుకొస్తానని హామీ ఇచ్చారు. సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం మరియు యూనియన్ బలోపేతం కోసం కృషి చేస్తానని, ముఖ్యంగా ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబీ రూల్స్ మరియు కన్వర్షన్‌పై పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు

# మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- అక్టోబర్ నెలలో విజయవంతంగా 240 ప్రసవాల నిర్వహణ
- రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ని సందర్శించి వైద్య బృందాన్ని అభినందించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -07 అక్షరం న్యూస్‌బీ


(రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న సిబ్బందికి లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలి (రామగుండం) గోదావరిఖని జనరల్ ఆసుపత్రి ని సందర్శించి వైద్య బృందాన్ని అభినందించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో అక్టోబర్ నెలలో 240 ప్రసూతులు నిర్వహించిన నేపథ్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ,వైద్య అధికారులు, ఆసుపత్రి గైనకాలజిస్టులు, ఓ.పి. సిబ్బంది, తదితర సిబ్బంది ని కలెక్టర్ సన్మానించారు. రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య చికిత్స నిమిత్తం అవసరమైన పరికరాలకు నిధులు సమకూర్చడం జరుగుతుందని, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రి లోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు తీసుకోవడానికి వీలు లేదని, డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. జిజిహెచ్ లో పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఐడీ కార్డులు జారీ చేయాలని అన్నారు. ఆసుపత్రి సెక్యూరిటీ పేషెంట్, పేషెంట్ సహాయకులతో అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు తెలుస్తుందని, ఈ పద్దతి మార్చుకోవాలని అన్నారు.

ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, ఆర్ఎంఓ డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల ట్రాకింగ్ కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- కోర్టు కేసుల ట్రాకింగ్ పై జిల్లా అధికారులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-07 అక్షరం న్యూస్‌బీ

కోర్టు కేసుల ట్రాకింగ్ కు ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేశామని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కోర్టు కేసుల ట్రాకింగ్ పై జిల్లా అధికారులకు, తహసిల్దార్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి కోర్టు కేసుల ట్రాకింగ్ కోసం నూతనంగా పోర్టల్ తయారు చేశామని అన్నారు. ప్రతి జిల్లా అధికారి పేరిట లాగిన్ తయారు చేసి కోర్టు కేసులు రెగ్యులర్ ఫాలో అప్ చేస్తూ ట్రాక్ చేసేందుకు వ్యవస్థ ఏర్పాటు చేశామని అన్నారు. సోమవారం నుంచి ఈ వ్యవస్థ పని చేయాలని, కోర్టు కేసుల సంబంధించిన సంపూర్ణ వివరాలు ఈ పోర్టల్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, సురేష్,జిల్లా అధికారులు , తహసిల్దార్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 2 గైనకాలజిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్,7 అక్షరం న్యూస్‌బీ

మంథని సామాజిక ఆసుపత్రి లో ఖాళీగా ఉన్న రెండు గైనకాలజిస్ట్ పోస్టులు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మంథనిలో ఖాళీగా ఉన్న 2 గైనకాలజిస్ట్ లు ,కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నిర్ణయించామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, ఒక్కో గైనకాలజిస్ట్ కు నెలకు రూ.లక్ష యాభై వేల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999,9491481481 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఏఐ ల్యాబ్ ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ప్రతి విద్యార్థి రోజుకు కనీసం అరగంట ఏఐ ల్యాబ్ వినియోగించాలి
- ఏఎక్స్‌ఎల్ పాఠశాలల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-07 అక్షరం న్యూస్

ఏఐ ల్యాబ్ ద్వారా కనీస విద్యా ప్రమాణాల పెంపుకు కృషి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఏఎక్స్‌ఎల్ పాఠశాలల పురోగతి పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఏఎక్స్‌ఎల్ పాఠశాలలో అవసరమైన మేర అదనంగా కంప్యూటర్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులు కనీస విద్యా ప్రమాణాలు పెంపొందించే దిశగా ఏఎక్స్‌ఎల్ ల్యాబ్ లను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఏఎక్స్‌ఎల్ ల్యాబ్ లో ప్రతి విద్యార్థి రోజుకు కనీసం అరగంట సమయం గడిపేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఏఎక్స్‌ఎల్ ల్యాబ్ లో అవసరమైన పరికరాలను పూర్తిస్థాయిలో అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. పిల్లల విద్యా ప్రమాణాలు పెంపు సంబంధించి వాస్తవిక రిపోర్టు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఏఎక్స్‌ఎల్ ల్యాబ్ లో పిల్లలకు రెగ్యులర్ గా ఇంగ్లీష్, తెలుగు, గణితం

పాఠాలు నేర్చుకునేలా చూడాలని అన్నారు. విద్యార్థుల పురోగతి పై పాఠశాలల్లో సమీక్షించుకుంటూ కనీస ప్రమాణాలు పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతం భారత జాతి ఆత్మను ప్రతిబింబిస్తుంది లక్కినేని

- సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించిన కొత్తగూడెం న్యాయవాదులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్ 07 /అక్షరం లీగల్ న్యూస్: 1875 నవంబర్ 7న బంకిమ్‌చంద్ర చటర్జీ రాసిన 'ఆనందమఠ్' నవలలో మొదటిసారిగా పొందుపరచబడిన వందేమాతరం గీతం నేటితో 150 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు లైబ్రరీ హాల్లో సమిష్టిగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ ...వందేమాతరం గీతం భారత జాతి ఆత్మను ప్రతిబింబిస్తుంది. ఈ గీతం మనలో దేశభక్తి భావాన్ని నింపి, దేశం కోసం త్యాగం చేసిన మహనీయులను స్మరింపజేస్తుందనీ, ప్రతి భారతీయుడి హృదయంలో వందేమాతరం స్ఫూర్తి శాశ్వతంగా నిలవాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, కార్యవర్గ సభ్యులు కాసాని రమేష్, మాలోత్ ప్రసాద్, ఉప్పు అరుణ్, అడపాల పార్వతి, కే. చిన్నికృష్ణ, అలాగే సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదోన్నతి పొందిన అధికారులను ఘనంగా సన్మానించిన టీబీజీకేఎస్ నాయకులు



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 07 అక్షరం న్యూస్:

ఆర్జీ 3 డివిజన్ ఏ ఎల్ పి గని కీ మేనేజర్ గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన పెంచలయ్య సేఫ్టీ ఆఫీసర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన కమలాకర్ లను శుక్రవారం ఏ ఎల్ పి గని ఆవరణంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి , ఏ ఎల్ పి ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు పూసాల శేఖర్, గొర్రె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్, సెంట్రల్ కమిటీ మెంబర్లు శ్రీకాంతారావు కేశవరావు గట్టు శ్రీనివాస్ యశ్వంత్ డివిజన్ కమిటీ నాయకులు దాసరి మల్లేష్ సుద్దాల తిరుపతి తిప్పారపు తేజ కుమార్ మాదాసు చంద్రయ్య సందీప్ రెడ్డి గడ్డం మహేష్ తోట రవి తదితరులు పాల్గొన్నారు..

# వందేమాతరం 150 సంవత్సరాల సందర్భంగా 300 మంది విద్యార్థిని విద్యార్థులతో ప్రేరణాత్మక కార్యక్రమం




రామగిరి (పెద్దపల్లి జిల్లా) నవంబర్ 7 అక్షరం న్యూస్:

రామగిరి మండలం సెంటినరీ కాలనీలో తెలంగాణ చౌరస్తాలో వందేమాతరం 150 సంవత్సరాల సందర్భంగా బీజేపీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ములుమూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేశభక్తి గీతాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది విద్యార్థులు కలిసి వందేమాతరం జాతీయ గీతం పాడి దేశభక్తిని ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతీయ భావాలు కలిగి ఉండాలని అప్పుడే దేశం అఖండ భారతదేశం గా వర్ధిల్లుతుందని వందేమాతరం అంటే వందే అంటే నమస్కారం మా తరము అంటే తల్లి వందేమాతరం స్ఫూర్తితో ఎంతోమంది బ్రిటిష్ వాళ్లతో పోరాడి మనకు స్వతంత్రం రావడానికి వారి ప్రాణాలు వందేమాతరం అంటూ విడిచి పెట్టారని వారందరినీ గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఇప్పుడు ఉన్న యువత మంచి భవిష్యత్తుకు నిర్మాణంగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, ప్రగతి విద్యాసంస్థ, వాణి సెకండరీ స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, లైన్స్ క్లబ్ అధ్యక్షులు మేకల డాక్టర్ శరణ్యమారుతి, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ అబు కేశవరెడ్డి, వాణి స్కూల్ పిటి తిరుపతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బార్ల శ్రీనివాస్, మెరుగు శ్రీకాంత్ రంజిత్, రవీందర్, దేవదాసు, కోటి, కొంకా రాజు,

రామగిరి ఏఎస్ఐ స్వామి కానిస్టేబుల్ కుమార్ స్వామి మదనయ్య బందోబస్తు నిర్వహించారు.

# పాఠశాలలను రెగ్యులర్‌గా తనిఖీ చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- నవంబర్ 10 వరకు శిథిలావస్థలో ఉన్న భవనాల వివరాలు అందించాలి
- పతిరోజు గంట నుంచి రెండు గంటల సమయం విద్యార్థులకు రీడింగ్ స్కిల్స్ పెంపు పై దృష్టి
- పాఠశాలలో ఇంటర్నెట్ సౌకర్యం ఉండేలా చూడాలి
- 5% పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి ఫుడ్ ఇన్స్ పెక్టర్ లచే ఆకస్మిక తనిఖీ
- విద్యా శాఖ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-07 అక్షరం న్యూస్! ప్రతి మండలంలోని మండల విద్యాశాఖ అధికారి తన పరిధిలోని పాఠశాలలను రెగ్యులర్ గా తనిఖీ చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.

శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీలి తో కలిసి విద్యా శాఖ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి విద్యాశాఖ సంబంధించి జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పురోగతి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయకపోవడం వల్ల పెద్దపల్లి జిల్లా వెనుకబడి ఉందని కలెక్టర్ తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు రెగ్యులర్ గా పాఠశాలలను ఫీల్డ్ విజిట్ చేస్తూ సదరు వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి, ధర్మారం, పాలకుర్తి మండలాల ఎం.ఈ.ఓ లు మినహాయించి ఎవరు వారి మండల పరిధిలో 100% పాఠశాల తనిఖీలు చేపట్టలేదని కలెక్టర్ తెలిపారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న పాఠశాలలను రెగ్యులర్ తనిఖీ చేస్తూ మెరుగైన విద్యాబోధన అందాల చూడాలని అన్నారు.

పాఠశాలల తనీఖీ ఉన్నతాధికారులు వీక్లీ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తరగతి గదిలో ప్రతి రోజు గంట నుంచి రెండు గంటల వరకు పిల్లల రీడింగ్ స్కిల్స్, గ్రహణ శక్తి పెంచే విధంగా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.

ప్రభుత్వ విద్యా సంస్థల పరిధిలో శిథిలావస్థలో ఉన్న నిర్మాణాల వివరాలు నవంబర్ 10 వరకు అందించాలని , ప్రభుత్వ పాఠశాలలో పాత సామాగ్రి, బీరువాలు, కుర్చీలు ,ఫ్యాన్లు విరిగిపోయిన బెంచీలు, స్క్రాప్ పూర్తి స్థాయిలో తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు.

అన్ని పాఠశాలల సమీపంలో పిచ్చి మొక్కలు, కంప చెట్లు ఎక్కడైనా ఉంటే వెంటనే పంచాయతీ కార్యదర్శి తో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని అన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్, ఇంటెర్నెట్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని దీనికి పాఠశాల సిబ్బంది సహకారం అందించాలని అన్నారు. యూ.ఐ.డి.సి లో ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి సంపూర్ణ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ కనెక్షన్ అందించేందుకు చర్యలు చేపట్టామని కలెక్టర్ తెలిపారు.

మధ్యాహ్నం భోజనం సంబంధించి వంట చేసేవారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించడంలో నాణ్యత పాటించాలని, 5 శాతం ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఇన్స్ పెక్టర్ ల ద్వారా ఆకస్మికంగా తనకి నిర్వహించి నాణ్యతను చెక్ చేయడం జరుగుతుందని అన్నారు.

జిల్లాలో ఉన్న ఆదర్శ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని, ప్రతి నెల 10వ తారీఖు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమక్షంలో సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ఎఫ్.ఆర్.ఎస్ అటెండెన్స్ పక్కాగా నమోదు చేయాలని, ఉపాధ్యాయుల 95%, స్టూడెంట్ 85% హాజరు తప్పకుండా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సెలవులు ఆన్ లైన్ లో నమోదు అయ్యేలా హెడ్ మాస్టర్ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, మండల విద్యాధికారులు , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరం గీతాలపన



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 7 అక్షరం న్యూస్:

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా శుక్రవారం జాతీయగీతం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతాలపన నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఆర్.జి-3, ఎపిఏ జి.ఎం కార్యాలయం నందు సామూహిక జాతీయ వందేమాతరం గీతాలాపన చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు పాల్గొన్నారు.సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో ఒక సంవత్సర కాలం పాటు నిర్వహించే కార్యక్రమాల అన్నింటిలో వందేమాతర గీతాన్ని ఆలపించడం జరుగుతుందని అందులో భాగంగా వందేమాతర గీతాన్ని ఆలపించడం జరిగిందని, 1875 నవంబర్ 7న జరిగిన అక్షయ నవమి శుభ సందర్భంగా బంకించంద్ర ఛటర్జీ జాతీయ గీతం వందేమాతరం రాశారని, వందేమాతరం మొదట సాహిత్య పత్రిక బంగదర్శన్ లో తన నవల ఆనందమఠంలో భాగంగా సీరియల్గా, తరువాత 1882లో స్వతంత్ర పుస్తకంగా కనిపించిందని, ఆ కాలంలో, భారతదేశం ప్రధాన సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతోందని, జాతీయ గుర్తింపు, వలస పాలనకు ప్రతిఘటన, స్పృహ పెరుగుతోందని, బలం, శ్రేయస్సు , దైవత్వం, స్వరూపంగా మాతృభూమిని ప్రార్థించే ఈ పాట, భారతదేశం ఐక్యత, ఆత్మగౌరవం మేల్కొలుపు స్ఫూర్తికి కవితాత్మక వ్యక్తీకరణను ఇచ్చిందని, 19వ శతాబ్దం చివరిలో 20వ శతాబ్దం ప్రారంభంలో వందేమాతరం ప్రజాదరణ వేగంగా పెరిగిందని, 1950 జనవరి 24న రాజ్యాంగాన్ని స్వీకరిస్తున్నట్లు ప్రకటిస్తూ, స్వతంత్ర భారతదేశ మొదటి అధ్యక్షులు, రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, భారతదేశ స్వేచ్ఛా పోరాటంలో చారిత్రాత్మక పాత్ర పోషించిన వందేమాతరం గేయాన్ని జనగణ మనతో సమానంగా గౌరవిస్తారని దానితో సమాన హోదాను కలిగి ఉంటారని పేర్కొన్నారని, స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, అధికారిక వేడుకలు, ప్రజా కార్యక్రమాలు, విద్యా సంస్థలలో వందేమాతరం ప్రత్యేక గౌరవ స్థానాన్ని కలిగి ఉందని, ఇది దేశభక్తి, ఐక్యత, ఆదర్శాలను సూచిస్తుందని, దాని చారిత్రక ప్రాముఖ్యత, జాతీయ ప్రాముఖ్యతను గుర్తించి, గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గం, జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలను నిర్వహించడానికి 2025 అక్టోబర్ 1వ తేదీన ఆమోదం తెలిపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఐటి డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల దృష్టికి వచ్చిన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- నూతనంగా ఎన్నికైన టీబీజీకేఎస్ ఏఎల్ పి పిట్ కమిటీ సభ్యులు
- ఏ ఎల్ పి గని అధికారులకు పరిచయ కార్యక్రమం



రామగిరి(పెద్దపెల్లి జిల్లా) నవంబర్ 07 అక్షరం న్యూస్:

అధికారుల దృష్టికి తీసుకువచ్చిన కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపుతూ నూతన కమిటీకి సహకరించాలని నూతనంగా ఎన్నికైన టీబీజీకేఎస్ ఏఎల్ పి పిట్ కమిటీ సభ్యులు గాని మేనేజర్ పెంచలయ్య ని కోరారు. గురువారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సూచనల మేరకు అర్జీ త్రి ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఏ ఎల్ పి మైన్ తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం నూతన పిట్ కమిటీ నియామకం చేపట్టారు. ఈ సందర్భంగా ఏరియా ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య కమిటీ సభ్యులందరినీ గని మేనేజర్ పెంచలయ్య కి మరియు వెల్ఫేర్ ఆఫీసర్ మధు కి పరిచయం చేశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులతో కలిసి అధికారులతో మాట్లాడుతూ ఏ ఎల్ పి గనిలో ని కార్మికుల సమస్యల పరిష్కారానికి మరియు కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయడంలోనూ బాధ్యతాయుతంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం వ్యవహరిస్తుందని హామీ ఇచ్చారు

ఈ సందర్భంగా మేనేజర్ పెంచలయ్య పరస్పర సహకారం తప్పకుండా ఉంటుందని అందరం కలిసి కంపెనీ అభివృద్ధికి కార్మికుల సంక్షేమానికి కృషి చేద్దామని పేర్కొన్నారు.ఎఎల్ పి పిట్ సెక్రెటరీగా వివి గౌడ్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీలుగా పూసాల శేఖర్, గొర్రె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్, షిఫ్ట్ ఇన్చార్జిలుగా జి సతీష్, మేకల చిన్నయ్య, స్వరాజ్యం, సత్యనారాయణ, సుమంత్, బ్రాంచ్ సెక్రటరీలుగా తిప్పారపు తేజ కుమార్, మాదా చంద్రయ్య, సందీప్ రెడ్డి, సెంట్రల్ కమిటీ మెంబర్స్ గట్టు శ్రీనివాస్, యశ్వంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గడ్డం మహేష్, తోట రవి, పెరిక రమేష్, ఎం సాగర్, శ్రీరారపు కుమార్, జాయింట్ సెక్రటరీలు సిహెచ్ సతీష్, ఉత్తేజ్ రాజేష్, పిట్ కమిటీ మెంబర్లు టి వెంకటేష్, రేండ్ల సందీప్, కే వెంకటేష్, పి సది, సోషల్ మీడియా మెంబర్స్ యు రమేష్, వినయ్ సింగ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శ్రావణ్ కుమార్, సంతోష్ వినయ్ రెడ్డి అబ్బయ్య సాయి తరుణ్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, బోయిన్పల్లి శ్రీకాంత్ రావు, డివిజన్ కమిటీ నాయకులు దాసరి మల్లేష్, సుద్దాల తిరుపతి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి సహచర ఉద్యోగుల ఆర్థిక సాయం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబరు 07:

ఆనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని భాంజీపేట గ్రామ పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్ పెగ్గపురం యాదగిరి (55) కుటుంబ సభ్యులకు మండల గ్రామ పంచాయతీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రూ.6 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు ఉమ్మగోని రాజేష్, కొయ్యడ బిక్షపతి, మల్లేష్, హజ్మత్, నాగయ్య, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం

- ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ




రామగిరి (పెద్దపల్లి జిల్లా)నవంబర్ 07 అక్షరం న్యూస్:

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అసంఘటిత కార్మికుల సంక్షేమంపై స్పందించి వారికి కనీస వేతనాలు పెంచే విధంగా కృషి చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ కార్యదర్శులు ఎం శ్రీనివాస్ లు కోరారు.శుక్రవారం ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ మార్క్స్ భవన్ లో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షులు ఐ కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు ఐ కృష్ణ, ఎం శ్రీనివాస్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలో వచ్చి సంవత్సర కాలం దాటిపోయినప్పటికీ రాష్ట్రంలో పనిచేస్తున్న అసంఘటిత రంగంలోని కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వారి సంక్షేమం వారికి కనీస వేతనాలు పెంచుతామని ప్రగల్ బాలు పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కనీస వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ కామ్రేడ్ అరుణ అక్క, కామ్రేడ్ జనార్ధన్, కామ్రేడ్ అనురాధ, కామ్రేడ్ భూమన్న, జె సీతారామయ్య. గంట నాగయ్య, ఆకుల వెంకన్న,

శివాజీ, కామ్రేడ్ సారంగపాణి, వీరితోపాటు వివిధ జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు




రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -08(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు టీ సాట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించారు. పోటీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. విజేతలు జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు

ఈ పోటీల నిర్వహణకు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం తరఫున శనిగరం సుధాకర్ నిమ్మరాజిరెడ్డి బందెల రాజ్ కుమార్ నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు వెంకట గోపాల చారి గణేష్ వేణుమాధవ్ బొప్ప సుధాకర్ ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ నిర్వహిణ కార్యక్రమం లో పాల్గొన్నారు

# ఐక్య ఉద్యమాలతో బీసీ రిజర్వేషన్ల సాధన

- మండల బీసీ జేఏసీ ఏర్పాటు సమావేశం విజయవంతం చేయాలి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-08(అక్షరం న్యూస్)

చీలికలు పేలికలుగా ఉన్న వివిధ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాల్సిన రిజర్వేషన్ల సాధన కోసం

బీసీ కుల సంఘాల అందరినీ కలుపుకొని ఐక్య ఉద్యమాలు నిర్మిస్తూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాలసిన రిజర్వేషన్ల సాధన కోసం ఈ నెల ముస్తాబాద్ మండల కేంద్రం లో 16 వ తేదీన ఆదివారం రోజున ముస్తాబాద్ మండల జేఏసీ ఏర్పాటు చేయబోతున్నట్లు బీసీ సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం లో సమావేశం ఏర్పటు చేశారు. సమిష్టిగా అందరు కలిసి ఏకగ్రీవ తీర్మానం ఏర్పటు చేశారు. మండలం లో గ్రామంలో ఉన్న కుల సంఘాల నాయకులు బీసీ రాజకీయ పార్టీ ల నాయకులు మేధావులు అందరు ఆదివారం జరిగే కార్యమము విజయవంతం చేయలని కోరారు బీసీ జనాభా దామాషా ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు కావాలంటే, ఆ అంశాన్ని రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో తప్పనిసరిగా చేర్చాలని డిమాండ్ చేశారు

# పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే పురోగతిపై నివేదిక సమర్పించిన అధికారి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

జాతీయ గణాంక కార్యాలయ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అదనపుకలెక్టర్ ( స్థానిక సంస్థలు , కమిషనర్ జె. అరుణ శ్రీ ని కలిసి నగరంలో జరుగుతున్న పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే పురోగతి గురించి వివరించారు. వేగంగా మారుతున్న ఆర్థిక వ్యవస్థ , త్వరితగతిన జరుగుతున్న సాంకేతిక అభివృద్ధి కారణంగా విదానాల రూప కల్పన లో స్వల్ప అంతరాలలో శ్రామిక గణాంకాల అవసరం కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలకు ఏర్పడుతున్నందున ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ సర్వే నిర్వహి%శీ%చడానికి ఉమ్మడి కరీం నగర్ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన పట్టణాలలో రామగుండం కూడా ఉందని తెలిపారు. రామగుండం లో సర్వే ప్రారంభించామని తొలుత సాధారణ వివరాలు సేకరించి అనంతరం ప్రత్యేక ట్యాబ్ ద్వారా 12 కుటుంబాలను ఎంపిక చేస్తామన్నారు .ఇందులో కుటుంబ యజమాని పేరు సభ్యుల వివరాలు విద్యార్హతలు వృత్తివిద్య కోర్సులు స్వయం ఉపాధి తదితర అంశాలు నమోదు చేస్తామని గుర్రం శ్రీనివాస్ గౌడ్ తెలిపారు . ఈ సంధర్భంగా అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్రావు ఉన్నారు. అదనపుకలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో అధికారులు సిబ్బందితో కలిసి జాతీయ గేయం వందే మాతరం ఆలపించారు . ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ బంకిమ్ చంద్ర ఛటర్జీ రాసిన వందే మాతరం గేయ%శీ% 150 ఏళ్ల వేడుకల సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు సామూహిక గేయాలాపన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు , మున్సిపల్ వివిధ విభాగాల అధికారులు , సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలకు ఎల్ఈడి టీవీ వితరణ



ఓదెల పెద్దపల్లి నవంబర్ 07(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోనిపోత్కపల్లి బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న యేబూషి సతీష్ కుమార్ యొక్క ప్రియమైన శిష్యుడు ఉన్నత చదువులు చదివి అమెరికా లో సెటిల్ అవడంతో అక్కడి నుండి ఎల్ఈడి టీవీ ని బహుమతిగా పంపించారు. దానిని మండల విద్యాధికారి రమేష్ చేతుల మీదుగా శుక్రవారం పాఠశాలకు అందించారు ఈ సందర్భంగా ఎంఈఓ వై రమేష్ మాట్లాడుతూ తన దగ్గర చదువుకొని ఉన్నతమైన అటువంటి ఉద్యోగం పొంది తను చదువుకున్న పాఠశాలకు చదువు నేర్పిన గురువుకు గుర్తుండి పోయేలా ఇలాంటి బహుకరించడం గొప్ప విషయం అనిఇది గురుశిష్యుల బంధానికి ప్రతీక ఇలా ప్రభుత్వ పాఠశాలపై ఇష్టంతో గురువు పై భక్తితో టీవీ ని పంపించినందుకు పాఠశాల బృందం శిష్యునికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాధా రాణి, కరుణాకర్ , మిర్జా సైఫ్ మరియు పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# తారక్ లో మార్పు సినిమా కోసమేనా?

గతకొన్ని రోజులుగా టాలీవుడ్ స్టార్ హీరో ఎన్టీఆర్ అభిమానులు సోషల్ మీడియాలో చర్చల్లో మునిగిపోయారు. దానికి ప్రధాన కారణం ఆయన కొత్త లుక్! ఇటీవల తారక్ హాజరైన కొన్ని ఈవెంట్లలో ఆయన లుక్స్ వైరల్ అయ్యాయి. అందులో ఆయన చాలా సన్నగా కనిపించారు. దీనిని చూసి ఫ్యాన్స్? ఆశ్చర్యపోతూనే కొంత ఆందోళన కూడా వ్యక్తం చేశారు. చాలామంది సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో "ఎందుకు తారక్ ఇంత లీన్‌గా కనిపిస్తున్నారు?" "ఈ మార్పు సినిమా కోసమేనా?" అంటూ కామెంట్లు చేస్తున్నారు.ప్రస్తుతం తారక్ ప్రశాంత్?నీల్?తో ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమా కోసం లుక్ మార్చుకుంటున్నారు. ఇందులో తారక్ లుక్‌పై ప్రశాంత్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. తాజాగా అదిరే అప్డేట్ ఇచ్చారు. తారక్ లుక్?ను దగ్గరుండి డిజైన్ చేయించుకుంటున్నారు. దీనికి సంబంధించిన ఓ ఫొటోను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఇందులో ప్రశాంత్ పర్యవేక్షనలో డిజైనర్ తారక్ లుక్?ను ట్రిమ్ చేస్తున్నారు. అలాగే త్వరలోనే ఇంకో షెడ్యూల్ షురూ కానున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ఈ సినిమాలో మునుపెన్నడూ చూడని కొత్త పాత్రలో కనిపించనున్నారని సమాచారం. అతని స్టైలింగ్, బాడీ ట్రాన్స్‌ఫార్మేషన్ ఈ సినిమాకే పరిమితమని టీమ్ చెబుతోంది. అభిమానులు కూడా ఇప్పుడు ఈ కొత్త లుక్ వెనక దాగి ఉన్న సర్‌ప్రైజ్ ఏమిటో తెలుసుకోవాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# క్రీడా స్ఫూర్తితో కొక్కో చాంపియన్షిప్ పోటీల నిర్వహణ

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ▪తెలంగాణ సినియర్ ఇంటర్ కో-కో చాంపియన్షిప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్-07 అక్షరం న్యూస్

క్రీడా స్ఫూర్తితో కొక్కో చాంపియన్షిప్ పోటీల నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ సినియర్ ఇంటర్ జిల్లా కో-కో చాంపియన్షిప్ పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి తెలంగాణ సినియర్ ఇంటర్ జిల్లా కో-కో చాంపియన్షిప్ పోటీలలో పాల్గొనే బృందాలకు, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. కోకో ఛాంపియన్షిప్ పోటీలు విజయవంతంగా నిర్వహించాలని, ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, జిల్లా ఎన్జీవో అధ్యక్షులు బొంకూరి శంకర్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు, తదితరులుపాల్గొన్నారు.

# జాతీయ గేయం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలులి

- రామగుండము పోలీస్ కమీషనరేట్ లో వందేమాతరం గీతాలాపన
- భరత జాతి బానిసత్వ విముక్తి , జనజాగృతి గీతం %-% వందేమాతరం..! : పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న బంకింఛంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన వందేమాతర గీతం 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం వందేమాతర గీతాలాపన కార్యక్రమం రామగుండము పోలీస్ కమీషనరేట్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కి పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ హాజరై అధికారులు, సిబ్బంది తో కలిసి వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు .ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ ..భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. మన గర్వం, గౌరవం, ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరికీ ఐక్యం చేస్తున్న జాతీయ గేయాన్ని గౌరవించేందుకు.. దేశభక్తి, కృతజ్ఞతకు సమష్టి ప్రతీకగా ఈ కార్యక్రమాలలో దేశ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమములో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ ఐ లు వామన మూర్తి, మల్లేశం, సూపరిండెంట్స్ ఇంద్రసేనారెడ్డి, సందీప్,సంధ్య, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎసఐ లు, ఆర్ ఐ లు శ్రీనివాస్, వామన మూర్తి, మల్లేశం, సిసి హరీష్, సీపీఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రౌడీషీటర్లు పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి గారు రౌడీషీటర్లకు హెచ్చరికలు జారీ చేశారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లకు శుక్రవారం కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి ప్రస్తుత జీవన శైలి గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా, గొడవలకు, దాడులకు, బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుందని కౌన్సెలింగ్ చేశారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేదిస్తామని వెల్లడించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఎస్ఐ భూమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లను 100% గ్రౌండ్ చేయాలి- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్-07 అక్షరం న్యూస్

జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100% గ్రౌండ్ చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు.శుక్రవారం లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఇందిరమ్మ ఇండ్ల పురోగతి క్షేత్రస్థాయిలో ఆశించిన ప్రగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 800 పైగా ఇండ్లు మార్కింగ్ కాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో చర్చించాలని, నిర్మాణానికి ఆసక్తి లేని పక్షంలో ఇండ్లు మంజూరు చేసి 45 రోజులు దాటితే సదరు లబ్ధిదారుని వద్ద రాతపూర్వకంగా ఆసక్తి లేదని స్వీకరించి ఇండ్లు రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల నిర్మాణానికి నిధులు లేని పక్షంలో మహిళా సంఘాల ద్వారా స్వయం సహాయక రుణాలు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% మార్కింగ్ పూర్తి కావాలని, మార్కింగ్ చేసిన ఇండ్లు బేస్మెంట్ వరకు నిర్మించేలా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాలని అన్నారు. భవిష్యత్తులో మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్ల సమయంలో లబ్ధిదారులకు ఆసక్తి లేనిపక్షంలో మంజూరు చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు ఆలస్యం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు,డి.పి.ఓ. వీర బుచ్చయ్య, ఎంపిడిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# వందేమాతరం సామూహిక గీతాలాపన



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 07:

మహాకవి బంకించంద్ర ఛటర్జీ బ్రిటీషు పాలకులను గడగడలాడించిన వం దేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలతో పాటుపోలీస్ స్టేషన్ లో శుక్రవారం వందేమాతరం సామూహిక గీతాలాపన చేశారు. వందేమాతరం గీతాన్ని 1875 నవంబరు 7న బంకించంద్ర ఛటర్జీ రాశారు. కార్యక్రమంలో రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, ఏఎస్ఐ కట్టమల్లు, ఉపాధ్యాయులు ఉపేందర్. బాల్నే నాగభూషణం, బి.రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్వైజర్ల పాత్ర ఆరోగ్య సేవల బలోపేతానికి కీలకం

- డీఎంహెచ్ఓ డాక్టర్ వాణిశ్రీ



పెద్దపల్లి ప్రతినిధి, నవంబర్ 7 (అక్షరం న్యూస్)

పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో శుక్రవారం సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ అధ్యక్షత వహించారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న సూపర్వైజర్ల పనితీరు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని ఆమె సమీక్షించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ వాణిశ్రీ ప్రజలకు ఆరోగ్య సేవలను చేరువ చేయడంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, పబ్లిక్ హెల్త్ నర్సులు, మల్టీ పర్పస్ హెల్త్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు మరియు సూపర్వైజర్ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సూపర్వైజర్లు తమ పరిధిలోని ఆరోగ్య ఉపకేంద్రాలు, గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి సమయపాలన పాటించాలన్నారు.గర్భిణీ స్త్రీల ఎర్లీ రిజిస్ట్రేషన్, వారికి నాలుగు హెల్త్ చెకప్స్, బర్త్ ప్లానింగ్ నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించాలన్నారు.మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్సీడీ (%చీజణ%) కార్యక్రమంలో రోగుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, మధుమేహం మరియు రక్తపోటు ఉన్నవారికి మందులు సమయానికి అందేలా చూడాలని ఆదేశించారు.క్షయవ్యాధి నియంత్రణలో భాగంగా ఎక్స్-రే వాహనం వచ్చినప్పుడు రోగులను తరలించి పరీక్షలు చేయించేందుకు ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి బుధ, శని వారాల్లో టీకాల షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక కార్యక్రమాలు నిర్వహించి, 100 శాతం వ్యాక్సిన్ పిల్లలకు అందేలా చూడాలని అన్నారు.అంతేకాక, రికార్డులు మరియు రిపోర్టులు సమయానికి జిల్లా కార్యాలయానికి చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, డాక్టర్ బి. కిరణ్ కుమార్, వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీ భవానీతో పాటు జిల్లా వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టిపిసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వెయ్యి మొక్కలు నాటిన కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

విశ్వసనీయ విద్యుత్ సరఫరాను బాధ్యతాయుతంగా అందించడం, శుభ్రమైన పచ్చని భవిష్యత్తును నిర్మించడం అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఎన్టీపీసీ సంస్థ 51వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు టౌన్ షిప్ లో శుక్రవారం ఉదయం మొక్కలు నాటే కార్యక్రమంతో ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా ఎన్టీపీసీ రామగుండం యాజమాన్యం భారీ వృక్షారోపణ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఎన్టిపిసి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ చందన్ కుమార్ సమంత నాయకత్వం వహించారు. ఆయనతోపాటు దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సమంత కూడా పాల్గొన్నారు. సీనియర్ అధికారులతో పాటు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని 1000 మొక్కలను నాటారు. ఈ వృక్షారోపణ కార్యక్రమం ద్వారా ఎన్టీపీసీ పర్యావరణ పరిరక్షణపై తన దీర్ఘకాల నిబద్ధతను మరోసారి చాటుకుంది. శక్తి ఉత్పత్తి మాత్రమే కాకుండా పచ్చని, పరిశుభ్రమైన భవిష్యత్తు నిర్మాణం పట్ల సంస్థ కట్టుబాటును ప్రతిబింబించే ఈ కార్యక్రమం సంస్థ అభివృద్ధి ప్రయాణంలో మరో మైలురాయిగా నిలిచింది . ఈ కార్యక్రమంలో ఏజయం హెచ్ఆర్ విజయ్ కుమార్ గుర్తింపు యూనియన్ బి ఎం ఎస్ కార్యదర్శి సాగర్ రాజు సత్యనారాయణ రెడ్డి గాండ్ల కొమురయ్య ఐఎన్టీయూసీ కార్యదర్శి ఆరేపల్లి రాజేశ్వర్ బొద్దుల రాజేశం అధికారుల సంఘం అధ్యక్షులు మహేందర్ కార్యదర్శి నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం అభివృద్ధి

- టి,పిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జమాల్ షరీఫ్



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) నవంబర్ 07:

కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం అభివృద్ధి అని టిపిసిసి మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ జమాల్ షరీఫ్ అన్నారు శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా షేక్పేట, బోరబండ,రహమత్ నగర్, ఎర్రగడ్డలో మైనార్టీ నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం అభివృద్ధి అని అన్నారు. పేదల సంక్షేమానికి పని చేసే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజలు ఆదరిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు, ఆ ఇంటికి విద్యుత్ వెలుగులు వచ్చాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్కొకరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు, మైనార్టీలకు రక్షణ కల్పించేది కేవలం కాంగ్రెస్ పార్టీ అన్నారు కార్యక్రమంలో ఇదాయత్ మీరా?న్, సిరాజుద్దీన్, జహంగీర్, సలామత్, అబ్దుల్ నయీం, అబ్దుల్ మొన్న రజి, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం గీతా లాపన



కరీంనగర్/జమ్మికుంట /నవంబర్ 07/అక్షరం న్యూస్:

కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీలో శుక్రవారం రోజున వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించా లనే ఉద్దేశంతో ఈరోజు పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారు లతో ఘనంగా వందేమాతరం గీతా లాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## ఎన్టిపిసి రామగుండంలో ఘనంగా 51వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.. ఎన్టిపిసి 50 సంవత్సరాల కానుకగా ఉద్యోగులకు లక్ష రూపాయలు



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

దేశ విద్యుత్ రంగంలో అగ్రగామి సంస్థగా నిలిచిన ఎన్టీపీసీ తన 51వ స్థాపన దినోత్సవాన్ని రామగుండంలో ఉత్సాహభరితంగా, పచ్చదనంపై అంకితభావంతో శుక్రవారం నిర్వహించారు. పీటీఎస్ పరిధిలోని కాకతీయ ఆడిటోరియం లాన్స్ వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు న. ప్రారంభంలోనే హెడ్ ఆఫ్ ప్రాజెక్ట్/జీఎం నివాస సముదాయం సమీపంలో భారీ వృక్షారోపణ కార్యక్రమంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. పచ్చని, శుభ్రమైన భవిష్యత్తు వైపు ఎన్టీపీసీ కట్టుబాటును ఈ కార్యక్రమం ప్రతిబింబించింది. తరువాత జరిగిన ప్రధాన వేడుకలో ప్రధాన అతిథి చందన్ కుమార్ సమంత, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రైజింగ్ డే వేడుకలను ప్రారంభించారు. అనంతరం రైజింగ్ డే కేక్ కట్టింగ్ చేశారు. అనంతరం బెలూన్ల విడుదల కార్యక్రమాలు జరిగాయి. ఈ వేడుకల్లో జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, యూనియన్‌లు అసోసియేషన్‌ల ప్రతినిధులు భాస్కర్ రెడ్డి సాగర్ రాజు ఆరేపల్లి రాజేశ్వర్ మహేంద్ర నవనీత్ రాథోడ్ ఈజిఎం విజయ్ కుమార్ ఇతర అధికారులు పాల్గొన్నారు. అదే సందర్భంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమంత, ఎన్టీపీసీ రామగుండం నిరంతర ప్రగతిని ప్రశంసిస్తూ, సంస్థ ఐదు దశాబ్దాల విశిష్ట ప్రయాణాన్ని స్మరించారు. విద్యుత్ ఉత్పత్తిలో నూతన ఆవిష్కరణలు, సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణలో ఎన్టీపీసీ సాధించిన విజయాలను ఆయన వివరించారు.

. తర్వాత ఎన్టీపీసీ సిఎమ్‌డీ గురుదీప్ సింగ్ నోయిడా నుండి చేసిన కార్పొరేట్ రైజింగ్ డే ప్రసంగంను లైవ్ వెబ్‌కాస్ట్ ద్వారా వీక్షించారు. ఎన్టిపిసి ప్రారంభించి 50 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ఉద్యోగులందరికీ లక్ష రూపాయలు కానుకగా ఇస్తున్నామని సిఎండి గురుదీప్ సింగ్ ప్రకటించారు. ఎన్టిపిసి అభివృద్ధికి ఉద్యోగులే కారణమని ఆయన అన్నారు.

## సెయింట్ థామస్ పాఠశాలలో స్పోర్ట్స్ డే

- విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా తెలియాలి.
- ప్రతీ పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడల పోటీలు నిర్వహించి, వారిని ఆ దారిలో ప్రోత్సహించాలి.
- ట్రస్మా అధ్యక్షులు. పుల్లూరి సంపత్ రావు



కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 07/అక్షరం న్యూస్:

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని, క్రీడలతో కీర్తి ప్రతిష్టలు లభిస్తాయని ట్రస్మా అధ్యక్షులు పుల్లూరి సంపత్ రావు అన్నారు. శుక్రవారం రోజున సెయింట్ థామస్ పాఠశాల స్పోర్ట్స్ డే సందర్భంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంపత్ రావు మాట్లాడుతూ క్రీడలతో శారీరక దృఢత్వం, ప్రశాంతత లభిస్తుందన్నారు. ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు క్రీడలపై ఆసక్తి చూపడం వల్ల చెడు మార్గాలకు దూరమవుతారని, తద్వారా బంగారు భవిష్యత్‌ను నిర్మించుకోవచ్చునన్నారు. పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఫాదర్ శరన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల్లో ప్రోత్సహించడం సెయింట్ థామస్ పాఠశాల ముందుంటుంది అని అన్నారు. ఎస్ జి ఎఫ్ క్రీడల్లో జమ్మికుంట మండల స్థాయి అండర్ 14 కబడ్డీ మొదటి స్థానంలో నిలిచారు, వాలీబాల్ రెండో స్థానంలో నిలిచారు, రన్నింగ్ 800 మీటర్ రెండు స్థానంలో నిలిచారు, జిల్లా స్థాయిలో సెయింట్ థామస్ విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం నాయకుల ముందస్తు అరెస్ట్

కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 07/అక్షరం న్యూస్:

బీసీ సంక్షేమ సంఘం మండలం ఆధ్వర్యంలో స్థానిక సంస్థలు ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుట కొరకై కరీంనగర్ జిల్లాకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సందర్భంగా పర్యటన సందర్భంగా ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టకుండా బీసీ సంక్షేమ సంఘం నాయకులను ముందస్తుగా అరెస్టు చేసినట్లు ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శి జంపాల రితీష్ ఉపాధ్యక్షులు తోడేటి మధుకర్ గౌడ్ కారింగుల రాజేందర్ కోశాధికారి చింతల కౌశిక్ , మురహరి రాజు, మేకల తిరుపతి, నల్లగొండ రాజు, గుండారపు సాయి, తోట రాజు, గడ్డి గోవర్ధన్, గైకోడి రాజు, గంధం రవీందర్, శ్రావణ్, హరికృష్ణ ,రమేష్, వినయ్, తదితరులు ఉన్నారు.



## మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీస్



ఓదెల పెద్దపల్లి నవంబర్ 07(అక్షరం న్యూస్)

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమ దోపిడి కి గురి చేస్తున్నాయని వెంటనే మా డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి పూసల రమేష్ ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ

మాట్లాడుతూ నవంబర్ 14 వరకు కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే 15 నుండి పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా 14 మండలాల్లో మధ్యాహ్న భోజనం నిలిపివేసి నిరవధిక సమ్మె చేస్తామని. 23 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయి అని అన్నారు అరకురా మెస్ బిల్లులను పెంచుతూ గౌరవ వేతనం పెంచకుండా మధ్యాహ్న భోజన బిల్లును సైతం ఆరు ఏడు నెలలు దాటిన ఇవ్వకుండా ధర్నాలు సమ్మెలు చేస్తే మాత్రమే ఒకటి రెండు నెలల డబ్బులు అకౌంట్లో వేస్తున్నారు అని అన్నారు దీనికి నిరసనగా జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులు నవంబర్ 15 సమ్మెకు సైరన్ ఊదారని అన్నారు 9 10 తరగతిలో 7 నెలల బిల్లులు కోడిగుడ్లకు సంబంధించిన ఏడు నెలల బిల్లులు మధ్యాహ్న భోజన కార్మికుల జీతాలు పూర్తిస్థాయిలో చెల్లించి అంగన్వాడి కి ఎలాగైతే నిత్యవసర వస్తువులు సరఫరా చేస్తున్నారు అదేవిధంగా గ్యాస్ నుండి మొదలుకొని పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలి అలాగే అంగన్వాడి ఆయ లకు ఎలాగైతే జీతం ఇస్తున్నారు అదేవిధంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు ప్రభుత్వాలు వెంటనే కనీసం వేతనం ఇవ్వాలి అప్పటివరకు సమ్మె విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారుకార్యక్రమంలో ఓదెల మండల కమిటీఅధ్యక్షురాలు ఎండి సలేహవర్కింగ్ ప్రెసిడెంట్ కలువల పద్మ. రాధిక పోచమ్మ దేవమ్మ శ్రీలత తో పాటు తదితరులు

## డి టైప్ క్వాటర్ అంగన్వాడీ కేంద్రంలో వందేమాతరం గీతాలాపన



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

: శుక్రవారం రోజు ఉదయం ఎన్ టి పి సి, పి టి ఎస్ లోని డి టైప్ క్వాటర్ అంగన్వాడీ కేంద్రం లో ప్రత్యేకంగా వందేమాతరం గీతాలాపన చేసి అంగన్వాడీ పిల్లలకు దేశభక్తి ని నూరి పోసారు అంగన్వాడీ ఉపాధ్యాయు రాలు కే సుజాత. ఈ మేరకు వందేమాతరం రచించి 150 సంవత్సరాల అయిన సందర్భంగా వందేమాతరం గీతాలాపన మహోత్సవం చేయడం జరిగింది. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిగీతం, ఉద్యమానికి మనోబలం తెచ్చిన శబ్ద తరంగం వందేమాతరం అని నవంబర్ 7, 1875న బంకిం చంద్ర ఛటర్జీ గారు పాటను స్వరపరిచి దేశానికి అంకితం చేసారు అని జనవరి 24, 1950లో జాతీయ హోదా కల్పించారు అని అంగన్వాడీ టీచర్ సుజాత తెలిపారు

## నవంబర్ 15,16న జరిగే సిఐటియు పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

- ఎర్రవెల్లి ముత్యం రావు, సిఐటియు జిల్లా కార్యదర్శి.



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సిఐటియు పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు 2025 నవంబర్ 15, 16 తేదీలలో పెద్దపల్లిలో జరగనున్నాయి. మహాసభలు విజయవంతం చేయాలని శుక్రవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఏ ముత్యంరావు గారు మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా గత మూడు సంవత్సరాలుగా కార్మికులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు, ఉద్యమాలు సిఐటియు నిర్వహించింది. అనేక విజయాలు కూడా సాధించింది. స్వతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య పోరాటాలకు కేంద్ర బిందువుగా కృషి చేసింది. రెండు రోజులపాటు జరిగే మహాసభల్లో జిల్లాలోని 30రంగాలు, 14మండలాలు , జిల్లాలోని మున్సిపల్, గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశ, సింగరేణి ఉద్యోగులు, హమాలి బిల్డింగ్, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్, ఎన్టిపిసి, సింగరేణి, ఆర్ ఎఫ్ సి ఎల్, రైల్వే, విద్యుత్తు రంగాలలోని కాంట్రాక్టు కార్మికులు, రైస్ మిల్ ఆపరేటర్లు సంఘం, డ్రైవర్లు సంఘం, పంపు హౌస్ కార్మికుల సంఘం తో పాటు కాంట్రాక్టు కార్మిక సంఘాల నుంచి సుమారు 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారని అన్నారు. నిరంతరం కార్మిక సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు మహాసభల జయప్రదానికి ఆర్థిక, సహాయ సహకారాలను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి, జిల్లా కార్యదర్శి ఏ ముఖ్యంగా ఈ ముత్యంరావు జిల్లా కోశాధికారి యం రామాచారి ఎన్ టి పి సి రామగుండం ఏరియా కమిటీ కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేష్, గుండు కనకయ్య, ముత్తునూరి సంపత్, బి అశోక్, డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిన వందేమాతర గీతం

• సిఐఎస్ఎఫ్ కమాండెంట్ అరవింద్ కుమార్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

వందేమాతర గీతం ఆనాటి స్వాతంత్ర ఉద్యమకారుల్లో పోరాట స్ఫూర్తిని రగిలించి స్వాతంత్ర ఉద్యమాన్ని ఉధృతంగా తీసుకెళ్లిందని రామగుండం ఎన్టిపిసి సిఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ అన్నారు. వందేమాతర గీతానికి 150 సంవత్సరాల సందర్భంగా ఎన్ టి పి సి లో సిఐఎస్ఎఫ్ జవాన్లచే వందేమాతర గీతాన్ని ఆలపించారు ఈ సందర్భంగా సీనియర్ కమాండెంట్ అరవింద్ కుమార్ మాట్లాడుతూ ఆనాటి స్వాతంత్ర ఉద్యమం కోసం బంకిం చంద్ర చటర్జీ రూపొందించిన వందేమాతర గీతం ప్రజల్లో దేశభక్తిని నింపి జన జాగృతి గీతంగా మారిందని జాతీయ సమైక్యత ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని అన్నారు ఈ సందర్భంగా సిఐఎస్ఎఫ్ జవాన్లు వందేమాతర గీతాన్ని ఆలపించారు

వందేమాతరం నినాదాలతో స్కూల్ పిల్లల స్కౌట్స్ అండ్ గైడ్స్ ర్యాలీ

వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సచ్ దేవ స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు, శుక్రవారం ఉదయం టిటిఎస్ నుండి పర్మనెంట్ టౌన్షిప్ షాపింగ్ కాంప్లెక్స్ వరకు జాతీయ జెండాలు చేత పట్టుకుని వందేమాతరం నినాదాలతో భారీ ర్యాలీని నిర్వహించారు, అదేవిధంగా కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు వందేమాతరం 150 సంవత్సరాల జ్ఞాపకార్థం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కెవి స్కూల్ ప్రిన్సిపల్ శోభన్ బాబు మాట్లాడుతూ ఈరోజు నుండి 7 నవంబర్ 2026 వరకు వందేమాతర గీతం జ్ఞాపకార్థ వేడుకలు కొనసాగిస్తామని విద్యార్థులకు వ్యాసరచన చిత్రలేఖన మరియు పోస్టర్ ఆవిష్కరణ తదితర పోటీలు నిర్వహించి విద్యార్థుల్లో మరింత అవగాహన కల్పిస్తామని అన్నారు

## విద్యార్థుల్లో క్రమశిక్షణ దేశభక్తి పెంచేది స్కౌట్స్ అండ్ గైడ్స్

• కె వి స్కూల్ ప్రిన్సిపల్ శోభన్ బాబు




జ్యోతి నగర్ నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ లో చేరిన బాల బాలికలకు దేశభక్తి క్రమశిక్షణ తో పాటు సమాజసేవ పెరుగుతుందని ఎన్టిపిసి రామగుండం కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శోభన్ బాబు అన్నారు, 75వ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఉదయం కేంద్రీయ విద్యాలయ స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులు భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు, ఈ సందర్భంగా కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ శోభన్ బాబు మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ బాలబాట ఉద్యమం లాంటిదని దీనిని సర్ రాబర్ట్ బ్రైడన్ బ్రెడెన్ 1907 లో దక్షిణాఫ్రికాలో జరిగిన యుద్ధంలో గాయపడిన వారికి సేవలందించిన కోసం ప్రారంభించాలని అన్నారు స్కౌట్ సైడ్ గ్రేడ్స్ లో చేరిన విద్యార్థులకు సేవాభావం పెరుగుతుందని అన్నారు, సైనిక దుస్తులతో ఉండే విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటారని కొనియాడారు, ఈ సందర్భంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పర్మినెంట్ టౌన్షిప్ లోని ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్దార్ భాష తోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్ టీచర్లు పాల్గొన్నారు

## వివాహ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబరు 7/ అక్షరంన్యూస్:

హైదరాబాదులోని అడ్రస్ క న్వెన్షన్ లో శుక్రవారంటిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మేనకోడలు వివాహ వేడుక ఘనంగాజరిగింది

ఈ వేడుకలకు ప లువురు మంత్రులు ఎమ్మెల్యేలు మాజీ ఎ మ్మెల్యేలుహాజరయ్యారుఈవివాహ వేడుక ల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రా వుపాల్గొని నూతన వధూవరులను ఆశీర్వ దించారు

# ఎంబీఏ విద్యార్థులకు బంగారు పథకాలు బహుకరణ




జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల గోదావరిఖనిలో చెందిన ఎంబీఏ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకుగాను బంగారు పథకాలు సాధించారు నేడు శాతవాహన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ద్వితీయ స్నాతకోత్సవ వేడుకలలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు విశ్వవిద్యాలయ కులపతి శ్రీ విష్ణుదేవ్ వర్మ మరియు ప్రొఫెసర్ సిజేరావు వైస్ ఛాన్సర్ హైదరాబాద్ కేంద్ర విశ్వవిద్యాలయం మరియు శాతవాహన విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ఆరుగురు విద్యార్థులు 9 బంగారు పథకాలను పథకాలను స్వీకరించారు పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు దూడెం తరుణ 2019- 2020 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు పొందినందుకు బంగారు పథకాన్ని సాధించారు అంతేకాకుండా ఫైనాన్స్ విభాగంలో అత్యధిక మార్కులు పొందినందుకుగాను మరొక బంగారు పతకాన్ని గెలుచుకున్నారు 2019- 20 విద్యా సంవత్సరంలో హెచ్ ఆర్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను మునిగంటి మౌనిక బంగారు పతకాన్ని గెలుచుకున్నారు 2020-21 విద్యా సంవత్సరంలో ఫైనాన్స్ విభాగంలో దేవులపల్లి ఉషశ్రీ బంగారు పతకాలు సాధించింది 2021-22 విద్యా సంవత్సరానికి గాను ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను మరియు ఫైనాన్సు విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను పున్నం కళ్యాణి రెండు బంగారు పథకాలను సాధించారు అదేవిధంగా 2021-22 విద్యాసంస్థల్లో హెచ్ ఆర్ విభాగంలో అత్యధిక మార్కులు సాధించినందుకు గాను కందూరి కళ్యాణి బంగారు పతకాని సాధించారు 2022-23 విద్యా సంవత్సరంలో ఎంబీఏ కోర్సులో అత్యధిక మార్కులకు గాను మరియు ఫైనాన్సు విభాగంలో అత్యధిక అత్యధిక మార్కులు పొందినందుకు చిట్టవేణి సాగరిక రెండు బంగారు పతకాలు సాధించారు ఈ ద్వితీయ స్నాతకోత్సవంలో పీజీ కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు 9 బంగారు పథకాలు సాధించిన పట్ల కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఈ మనోహర్ అధ్యాపకులు డాక్టర్ రవి డాక్టర్ ప్రసాద్ సావిత్రి అజీజ్ సల్మా సుల్తానా డాక్టర్ సుధా డాక్టర్ అంబికా డాక్టర్ రఘుపతి అనిల్ కుమార్ రమ్యశ్రీ రవీందర్ తదితరులు విద్యార్థిని విద్యార్థులను అభినందించారు




## ఎలకలపల్లి. జడ్పీహెచ్ఎస్‌లో షీ టీం పై అవగాహన



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎఫ్సీఐ ఎలకలపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు శుక్రవారం

హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, లిగుడ్ టచ్, బ్యాడ్ టచ్,లి ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ మరియు ,హెడ్ మాస్టర్ విమల మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు వినూత్న కార్యక్రమం




కరీంనగర్/జమ్మికుంట/నవంబర్ 7/అక్షరం న్యూస్ :

జమ్మికుంట, హుజూరాబాద్ వైపుగా వెళ్ళే దారిలో డివైడర్స్ కు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రహించి సాలిడ్ వేస్ట్ రూల్స్ ప్రకారం రెడ్యూస్, రియూస్, రీసైక్లింగ్ నుండి జమ్మికుంట మున్సిపాలిటి వాహనాలకు ఉపయోగం లేని వాహనాల టైర్లతో డివైడర్స్ కు కొటేషన్ లతో గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట నుండి హుజూరాబాద్ కు వెళ్లే డివైడర్స్ సమీపంలో చాలా రోడ్డు ప్రమాదాలు జరిగాయని, వాటిని అరికట్టేందుకు మున్సిపల్ వాహనాల ఉపయోగం కానీ టైర్లను డివైడర్లకు రంగులతో ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పనికిరాని టైర్లను రియూజ్ చేసి ఇటువంటి ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు దీనివల్ల రోడ్డు ప్రమాదాలు అరికట్టవచ్చని ఆయన తెలిపారు. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డిఆర్ సిసి ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. దీనివల్ల పారిశుధ్య కార్మికులు వాటిని రీయూస్ చేసి వాటి ద్వారా వచ్చే ఆదాయాన్ని వారికే అదే విధంగా చూస్తున్నామని, ఇటువంటి కార్యక్రమానికి సహకరించిన ప్రజాప్రతినిధులకు, ప్రజలకు, మున్సిపల్ అధికారులకు, కార్మికులకు, ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## పెట్రోలు పోసుకొని ఆత్మహత్య కు పాల్పడిన మహిళను హాస్పిటల్ లో చేర్పించిన గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి మెడికల్ కాలేజ్ ఎదురుగా ఉన్న చెట్ల పొదలలో ఒకరు శరీరానికి మంట అంటించుకొని అరుస్తున్నారు అని మెడికల్ కాలేజీ విద్యార్థులు గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి కి సమాచారం అందించగా వెంటనే ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని ఆ మహిళను ఆసుపత్రికి తరలించారు. పరిశీలించగా అక్కడ ఒక మహిళ సగం కాలిన శరీరంతో ప్రాణాపాయ స్థితిలో అక్కడ పడి ఉండగా సిఐ సిబ్బంది మరియు మెడికల్ కళాశాల విద్యార్థుల సహాయంతో స్వయంగా మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించడం జరిగింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన ఎలా జరిగిందని అంశంపై విచారణ జరుపుతున్నారు.

## జాతీయ గీతం వందేమాతరం 150వ వార్షికోత్సవం



కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 7/అక్షరం న్యూస్:

జాతీయగీతం వందేమాతరం 150 వ వార్షికోత్సవ సందర్భంగా ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ప్రత్యేక వందేమాతర గీతాల కార్యక్రమాన్ని నిర్వహించి దేశభక్తి నీ చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమానికి ప్రేరేపించిన గీతానికి జాతీయత భావాన్ని ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ సిబ్బంది అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎంపీటీసీ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో శుక్రవారం భారత విప్లవ ఉద్యమంలో అమరులైన వీరులకు జోహార్లు అర్పిస్తూ సంస్మరణ సభ గుమ్మడి వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు.సభ ప్రారంభానికి ముందు అమరులను స్మరిస్తూ 2నిమిషాలు మౌనం పాటించడం జరిగింది ఈ సందర్భంగా లిసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్. సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ మాట్లాడుతూ 100 సంవత్సరాల కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవోద్యమంలో ప్రజల కోసం ఈ దేశ మార్పు కోసం ప్రజాతంత్ర సోషలిస్టు విప్లవం కోసం పోరాడి ఎంతోమంది తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించారు అన్నారు నవంబరు ఒకటి నుండి ఏడు వరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అమరవీరుల ఆశయ సాధన కోసం సభలు సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారుబిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కులతత్వ మతతత్వ రాజకీయాలను రెచ్చగొడుతూ పేద ప్రజల పైన దళితుల పైన మైనార్టీల పైన దాడులు చేస్తుంది వారి హక్కుల కోసం పోరాడుతున్న విప్లవ పార్టీ నాయకులను ఎన్కౌంటర్ పేరుతోని చంపుతున్నారుఆపరేషన్ కగార్ పేరుతోటి అడవిలో ఉన్న సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధంగా అడివి అక్కలు చట్టాన్ని ఉల్లంఘిస్తూ ఆదివాసుల గిరిజనుల పైన తీవ్రమైన నిర్బంధాన్ని పెట్టింది బూటకపు ఎన్కౌంటర్ చేస్తూ వందల మందిని చంపుతున్నారుపోడు భూములు చేసుకున్న రైతులకు నేటికీ పట్టాలిచ్చే పరిస్థితి లేదు. అడవిని కాపాడుతున్న ఆదివాసులపై కుట్ర కేసుల పెడుతూ అడవి సంపదను కూడా దోచుకుంటున్నారుఅకాల వర్షాలతోటి రైతులు తీవ్రంగా నష్టపోతుంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు నష్ట పరిహారం అందించడం లేదు బిజెపి మోడీ ప్రభుత్వం కుల మత దేవుడు పేరుతో ప్రజలు విభజిస్తూ పాలన చేస్తున్నారుప్రజలకు ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టకుండా కాలయాపన చేస్తున్నారు వీరికి బుద్ధి చెప్పే విధంగా హామీలు అమలు కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచారు అమరుల ఆశయాల వెలుగులు ప్రతి ఒక్కరు ప్రయాణించాలి అని అదే నిజమైన నివాళి అవుతుంది అన్నారులిఇంకా ఈ అమరవీరుల సంస్మరణ సభలో పార్టీ నాయకులు జిల్లాలి లినాయకులు గుమ్మడి వెంకన్న గొల్లపల్లి చంద్రయ్య మార్త రాములు ఈసంపల్లి రాజేందర్ గూడూరి వైకుంఠం కోడిపుంజుల లక్ష్మీ తూళ్ళ శంకర్ కలువల రాయమల్లు మల్లయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగావందేమాతరం150 ఏళ్ల వేడుకలు



కామారెడ్డిజిల్లా /ఎల్లారెడ్డి/నవంబర్7/ అక్షరంన్యూస్: బంకించంద్రచటర్జీరాసిన వం దేమాతరగీతంనేటికీ150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభు త్వ ఆదేశాల మేరకు సిఎస్ కె రామకృష్ణా రావు ఉత్తర్వులు జారీ చేయడంతో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు స్థా నికఅనుబంధగుర్తింపు సంస్థలన్నింటిలోను అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆల పించారు ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాల యంలో ఆర్డిఓ పార్థసింహారెడ్డి తహసిల్ కా ర్యాలయంలో తహసిల్దార్ ప్రేమ్ కుమార్ ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీడీవో తా హెరాబేగం మున్సపల్ కార్యాలయంలో మునిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్ సామూహికంగా వందేమాతర గీతాన్ని ఆల పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూవందేమాతర గీతం దేశభక్తికి స్ఫూర్తి అ ని ఇది ఆత్మగౌరవం ఐక్యత సంస్కృతికి చి హ్నమని అన్నారు

## పాల్వంచ పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పాల్వంచ/ నవంబర్ 07/ అక్షరం న్యూస్ దొంగతనం చేయడానికి ప్రయత్నించిన గ్యాంగును అరెస్టు చేసిన పాల్వంచ పోలీసులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. గురువారం నాడు అర్ధరాత్రి 2గంటల సమయంలో పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్ నందు పాల్వంచ సీఐ సతీష్ తన సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా అదే ప్రాంతంలో ఒక ఇంట్లో దొంగతనం చేయడానికి వచ్చిన 09 మంది దుండగులను పట్టుకోవడం జరిగింది. కత్తులు, మాస్కులు మరియు ఇనుప రాడ్లతో రెండు కార్లతో తిరుగుతూ పట్టుబడిన 09 మందిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన పాల్వంచ పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని ఈ జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించి శాలువ కప్పి ప్రశంసా పత్రం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో భాద్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తూ, వారి రక్షణ కొరకు పాటుపడే అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా మంచి పేరు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సై సుమన్ మరియు కానిస్టేబుళ్ళు హుస్సేన్, అబ్బురాములు పాల్గొన్నారు.

## టి స్యాట్, టి.యస్.జి .హెచ్.యం.ఎ ఆధ్వర్యంలో మండల స్థాయిలో క్విజ్ కాంపిటేషన్ పోటీలు

• జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాల విద్యార్థుల కు ద్వితీయ స్థానం.




కరీంనగర్/ జమ్మికుంట/ నవంబర్ 07/అక్షరం న్యూస్:

శుక్రవారం రోజున టి స్యాట్, టి.యస్.జి. హెచ్.ఎం.ఎ. ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపన్యాస పోటీలు, క్విజ్ కాంపిటీషన్ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.మండలంలోని 11 పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు.ఈ పోటీలలో జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్విజ్, ఉపన్యాసం పోటీలలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు.జమ్మికుంట (బాలురు) ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు టి. రాజు, యం.సాయికృష్ణ, టి. సంతోష్, యస్. జయదీప్ తదితరులు క్విజ్, ఉపన్యాస పోటీలలో పాల్గొని మండలంలో ద్వితీయ స్థానంలో నిలిచారని, పాఠశాలకు మంచి పేరు తీసుకొచ్చే దిశగా విద్యార్థులు నడుచు కుంటున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ పిల్లల ప్రతిభా సామర్థ్యాలను, నైపుణ్యాలను కొనియాడారు.మండల విద్యాశాఖ అధికారిణి హేమలత మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలంటే పుస్తక పఠనం, స్వీయ అభ్యసనం అలవర్చుకోవాలని సూచించారు.విద్యార్థులు ద్వితీయ స్థానంలో బహుమతులు పొందడంపై ప్రధానోపాధ్యాయులు బాదం సూరేష్ బాబు తో పాటుగా ఉపాధ్యాయ సిబ్బంది టి. సంతోష్ కుమార్, రవీందర్ రెడ్డి, ఏసుమని, ప్రభాకర్ రెడ్డి, వనజ, సమ్మయ్య, యం. స్వామి, విజయ, శైలజ, యం. శ్రీనివాస్, కె. సంపత్, ప్రభాకర్, వరదరాజు,లక్మి, రాం.రాజయ్య, ఎల్లయ్య, జి. తిరుమల, స్వరూప రాణి తదితరులు విద్యార్థులను ప్రశంసించారు. పాఠశాలను ప్రయోగశాలగా మార్చుకొని, సన్మార్గమున నడుచుకోవాలని కోరుతూ విద్యార్థులకు బహుమతులు, సర్టిఫికేట్స్ అందజేసినారు.

## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

• మునిసిపల్ కమిషనర్: మహేష్ కుమార్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్7/ అ క్షరంన్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో నిఇందిరమ్మఇండ్లమంజూరైనలబ్ధిదారులు వెంటనే ప్రారంభించి నిర్మాణాలు త్వర గా పూర్తి చేయాలని ఎల్లారెడ్డి మునిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్ సూచించారు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మే రకు గత మూడు రోజులుగా మునిసిపల్ పరిధిలోని పలు వార్డులలో పర్యటించి ల బ్ధిదారులకుఅవగాహన కల్పిస్తున్నారు ఇం దులో భాగంగా శుక్రవారం మున్సిపల్ పరి ధిలోని 5వవార్డ్ గండిమాసానిపేటగ్రామం లో లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణ పను లను వెంటనే ప్రారంభించాలని సూచించా రు ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇం డ్లను అందించాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టిందని ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు లబ్ధిదారులు మెప్మా సహాయక సంఘాల ద్వారా రెండు లక్షల రుణ సదుపాయాన్ని సైతంసద్వినియోగంచేసుకోవచ్చునిఈ సం దర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో వా ర్డ్ అధికారి జ్యోతి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ సాయా గౌడ్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సీనియర్ నా యకుడు మాజీ సొసైటీ చైర్మన్ ఎంఏ ము ఖీద్ తదితరులు గ్రామస్తులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## తేమ శాతం తో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/నవంబర్-07(,అక్షరం న్యూస్)

కొనుగోలు కేంద్రాల్లో సరైన వసతుల్లేకపోవడంతో కు ప్పులు కుప్పలుగా నిల్వ ఉన్న ధాన్యపు రాసులు వర్షానికి తడిసి రంగుమారి మొలకెత్తుతున్నాయని.

ప్రభు త్వం స్పందించి తడిసి రంగు మారిన, మొలకెత్తిన ధాన్యాన్ని తేమ శాతంతో సంబంధం లేకుండా కొనుగోలు చేసి త్వరగా కాంటాలు వేయాలనిముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు శుక్రవారం బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూరైతులు వడ్ల కొనుగోలు సెంటర్లలో ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకుండా పాయిందని,. వర్షాలు పడి రైతన్నలు నష్టపోతుంటే ప్రభుత్వం కొనుగోలు సెంటర్లలో వడ్లను కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఆరు నెలలు కష్టపడి పండించిన పంట అకాల వర్షాల వల్ల నష్టపోతున్నారనిఅన్నారు. వెంటనే తేమశాతం చూడకుండా కాంటాలు చేసి వడ్లను కొనుగోలు చేయాలని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ముస్తాబాద్ పట్టణ బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి, మాజీ ఏ ఎం సి చైర్మన్ యాది మల్లేశం, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు చెవుల మల్లేశం, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులుశీలంస్వామి,నాయకులుతాళ్ల రాజు గూడూరి భరత్,పడిగే ఆంజనేయులు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

## రామగుండం రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద ప్రమాదకర పరిస్థితులపై కమిషనర్ కు విజ్ఞప్తి



జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం స్టేషన్ కి వెళ్లే దారిలో రైల్వే అండర్ బ్రిడ్జి క్రింద డ్రైనేజ్ వాటర్ తో బ్రిడ్జి లోపట పాకూరు పట్టిద్విచక్ర వాహనాలుపైన వెళ్లేవారు క్రింద జారిపడి ప్రమాదానికి గురి అవుతున్నారనీ రామగుండం రైల్వే మెంబర్ అనుమాస శ్రీనివాస్ జీన్స్ శుక్రవారం రామగుండం కమిషనర్ జై అరుణశ్రీకి వినతి పత్రం సమర్పించారు. బ్రిడ్జ్ లోపల లైటింగ్స్ లేకపోవడంతో చీకటిగా ఉండడం వలన రాత్రి వేళలో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది అందుకు రామగుండం మున్సిపల్ కమిషనర్ను ఈ రెండు సమస్యల మీద లైటింగ్ మరియు పాకూరు మీద కమిషనర్ కి మెమోరండం ఇవ్వగా దానిపైన స్పందించిన కమిషనర్ సంబంధించిన అధికారులను పంపించి డ్రైనేజీ కి దారి మళ్లించి మరియు లైటింగ్స్ ఏర్పాటుకు కృషి చేస్తానని మున్సిపల్ కమిషనర్ హామీ ఇచ్చారు

## చెరువులోకి చేప పిల్లల విడుదల



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -08(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండలం బందన్ కల్ గ్రామం లో ఉన్న ఊర చెరువు, రేగుల చెరువు లలో 2లక్షల పదివేల చేపలను రాజన్న సిరిసిల్ల ఫిషరీష్ చేర్మెన్ చొప్పరి రామచంద్రం, రెండు చెరువులో వంద శాతం ప్రభుత్వ సబ్సిడీతో ఉచిత చేప పిల్లల్ని స్థానిక నాయకులతో కలసి శుక్రవారం చెరువు లలో విడుదల చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు జీవనాధారంగా నిలుస్తాయని, చేపల పెంపకం ద్వారా రైతులు, మత్స్యకారులు ఆర్థికంగా బలపడతారని అన్నారు. మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణి కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఫిషరీస్ చైర్మన్ చొప్పరి రామచంద్ర , సెస్ డైరెక్టర్ అంజి రెడ్డి , జిల్లా డి ఎఫ్ సి ఎస్ అధికారిని సౌజన్య, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి, ఏవో ఏ ఈ ఓ రేవతి, నాయకులు కార్తీక్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, జెల్ల మల్లయ్య,పండరి,తిరుపతి , మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై మెరుపు దాడి ఆరుగురుపై కేసు నమోదు

కరీంనగర్/ఇల్లందకుంట/నవంబర్ 7/అక్షరం న్యూస్:

మండలం పరిధిలోని మర్రివానిపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ మన బృందంతో మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరు వ్యక్తులను గుర్తించి వారి దగ్గర నుండి రూపాయలు 1250 స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా చట్ట వ్యతిరేకంగా పేకాట చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే చటపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆఖరిగింజవరకు ధాన్యంకొనుగోళ్ళు రైతులు ఆందోళన చెందవద్దు

• ఎమ్మెల్యే : మదన్ మోహన్ రావు



కామారెడ్డిజిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 7/ అక్షరంన్యూస్:

ఆఖరిగింజవరకుధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎ లాంటి ఆందోళనకు గురికావద్దని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు శుక్రవారం ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రంలోనిమేడిపల్లి గ్రామంలోఆయన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు ఈ సం దర్భంగా మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజ కవర్గ రైతులు కష్టపడి పండించిన ధాన్యా న్ని చివరిగింజవరకు కొనుగోలుచేసేలా చూ స్తానని అన్నారు అవసరమైతే రాష్ట్ర వ్యవ సాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో వ్యక్తిగతంగా కలిసి మాట్లాడతానని అ న్నారుఈకార్యక్రమంలోఆయనవెంట కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలుతదితరులు ఉన్నారు

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మదన్ మోహన్



కామారెడ్డిజిల్లా/ ఎల్లారెడ్డి/ నవంబర్ 7/ అక్షరంన్యూస్

ఎల్లారెడ్డి నియోజకవర్గం రా మారెడ్డి మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ లోరూ.40 లక్షలవ్యయంతో సీసీ రోడ్లు డ్రై నేజ్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ శంకుస్థాపన చేసారుఇటీవల కురి సినభారీ వర్షాల కారణంగా కాలనీలో రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థలు దెబ్బతిన్నాయిస్థానిక కాంగ్రెస్ నాయకులుప్రజలవిజ్ఞప్తిపై ఎమ్మె ల్యేమదన్ మోహన్ వెంటనే స్పందించి సి ఆర్ఆర్ నిధులద్వారారూ40 లక్షలను మం జూరు చేశారుఈ సందర్భంగా కాలనీవాసు లు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలిపారు ప్రజల సమస్యలను గుర్తిం చిన వెంటనే పరిష్కరించినందుకు వారు ఆనందం వ్యక్తం చేశారుఈసందర్భంగా ఎ మ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ రా మారెడ్డిమండలంలోనిప్రతిగ్రామంలో అభి వృద్ధి పనులు జరుగుతున్నాయని గ్రామా ల్లో సీసీ రోడ్లు గంగమ్మవాగుపై వంతెన రా మరెడ్డి రామాలయ దేవస్థానం కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధి వంటి పలు అభి వృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టింద ని ప్రజల ఆశీస్సులతో రామరెడ్డి మండలం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రె స్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నా గతాన్ని ఎందుకు గుర్తు చేస్తున్నావ్

తెలుగుతో పాటు తమిళ, కన్నడ, హిందీ భాషల్లో సింగర్ చిన్మయి శ్రీపాద చాలా పాపులర్. పాటలతో పాటు మహిళా హక్కులపై కూడా తరచూ తన గొంతు వినిపిస్తుంటుంది. పురుషాధిక్య సమాజంలో మహిళలపై జరిగే వేధింపులను ఏమాత్రం ఉపేక్షించకుండా కంప్లైంట్ చేస్తుంటుంది. తాజాగా మరోసారి చిన్మయి వార్తల్లో నిలిచింది. మంగళసూత్ర ధారణ విషయంలో చిన్మయి భర్త రాహుల్ రవీంద్రన్ వెల్లడించిన అభిప్రాయంపై సోషల్ మీడియాలో చర్చ జరుగుతుండగా, ఓ యూజర్ చిన్మయి గతాన్ని తోడడంతో డిబేట్ హీటెక్కింది. సింగర్ ఎదుర్కొన్న లైంగిక వేధింపులను నెటిజన్ డిస్కషన్ మధ్యలోకి తేవడంతో ఫైర్ అయ్యింది. ప్రస్తుతం ఇది ఇంటర్నెట్, సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.చిన్మయి భర్త, ఫిల్మ్ మేకర్ రాహుల్ రవీంద్రన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, 'మంగళసూత్రాన్ని ధరించాలా? వద్దా? అనేది పూర్తిగా చిన్మయి ఇష్టమే' అంటూ వెల్లడించాడు. దీనిపై సోషల్ మీడియాలో చాలా చర్చలు మొదలయ్యాయి. దీనికి 'అది ఒక ఇంటర్వ్యూలో చేసిన కామెంట్. ఇందుకు ఆయన్ను పురుషులు నిందించడం మొదలు పెట్టారు. నిజం చెప్పాలంటే,నేనిక్కడ మహిళల గురించి ఆందోళన చెందుతున్నాను' అంటూ ట్వీట్‌తో చిన్మయి బదులిచ్చింది. దీనిపై 'ఎక్స్'లో %వజశీశ్రీఖఓమ్ఖశ్రీశీ% అనే యూజర్ నేమ్ కలిగిన వ్యక్తి అభ్యంతరకర కామెంట్ చేశారు. గతంలో వైరముత్తు బారి నుంచి రక్షించుకోలేని నువ్వు.. ఇతర మహిళల భద్రతపై ఆందోళన చెందడమేంటని ప్రశ్నించారు. 2018లో మీటూ ఉద్యమ సమయంలో తమిళ లిరిసిస్ట్ వైరముత్తు తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని చిన్మయి ఆరోపించిన విషయం తెలిసిందే.ఈ యూజర్ కామెంట్‌కి సింగర్ ఘాటుగా బదులిచ్చింది. 'అవును. ఎందుకంటే, తడుము కోవడం, లైంగిక వేధింపులకు గురికావడం నా తప్పు. మీలాంటి పురుషులు నా లైంగిక వేధింపుల ఎపిసోడ్ గురించి ఎందుకు ప్రస్తావి ంచాలి? అర్థం లేని విషయాన్ని ప్రూవ్ చేయడానికా? దయచేసి ఢిల్లీలోని గాలిలో అదృశ్యమైపోండి.. దాన్ని పీల్చాల్సిన అవసరం నాకుండదు' అని రిప్లై ఇచ్చింది. అయినా, ఆ యూజర్ తన ఆర్గుమెంట్‌ని కొనసాగిస్తూ.. లైంగిక వేధింపులకు సపోర్ట్ ఇస్తోందని, వారి పక్షాన నిలుస్తోందని ఆరోపించారు. దీనిపై 'నేనొక సాధారణ ప్రశ్న అడుగుతున్నా. మీ తెలివితక్కువ వాదనతో నా లైంగిక వేధిం పులవిషయాన్నిపదేపదేఎందుకులేవదీస్తున్నారు'అంటూ మండిపడింది.

# రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

• వ్యవస్థాపకులు ఎం.డి రజాక్ అండ్ బ్రదర్స్ ను అభినందించిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ : శాలెం రాజు

• ఉచిత కంటి శిబిరంలో పరీక్షలు నిర్వహించిన ఖమ్మం శరత్ మాక్సివిజన్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ నవంబర్ 07/ అక్షరం న్యూస్: కొత్తగూడెం పట్టణ చుంచుపల్లి మండలంలోని. రుద్రంపూర్ జడ్పీ హైస్కూల్ నందు రాజ్ మొహమ్మద్ జాన్ బీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంను ఏర్పాటు చేసిన రాజ్ మొహమ్మద్ జాన్ బీ వ్యవస్థాపకులు ఎం.డి రజాక్ అండ్ బ్రదర్స్ ను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ప్రత్యేకంగా అభినందించారు.

ఖమ్మం శరత్ మాక్సివిజన్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉచితంగ మెగా కంటి వైద్యశిబిరంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, హ్యాండ్లూమ్ టెక్స్టైల్ అడిషనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఆఫ్రిద్, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ రాము పాల్గొని, వారి చేతుల మీదుగా ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిఎం శాలెం రాజు మాట్లాడుతూ రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి, మనకున్న దాంట్లో పేదలకు దానం చేసి సేవ గుణం అలవర్చుకున్న రజాక్ అండ్ బ్రదర్స్ కుటుంబ సభ్యులను అభినందించారు. వ్యవస్థాపక అధ్యక్షుడు రజాక్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఈరోజు రుద్రంపూర్ జడ్పీ హైస్కూల్ నందు ఉచిత కంటి శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందనీ, రుద్రపూర్, గౌతమ్ పూర్, ధన్బాద్, అలాగే చుట్టుపక్కల మండలాల, గ్రామాల, నుండి ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకోవడం జరిగిందనీ, రాజ్ మహమ్మద్ జాన్ బి సేవా సంస్థ ఏర్పాటు చేసిన ఉచిత కంటి శిబిరానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ చైర్మన్ పాషా జునైద్, ఫాతిమా రజాక్, అభిలాష్, జడ్పీ హైస్కూల్ ఇన్చార్జి లక్ష్మి, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, భీముడు, పోచం శ్రీనివాస్, మోహన్ రెడ్డి, ప్రభాకర్, దాసరి రవీందర్, పంచాయతీ సెక్రెటరీ నరేందర్, నాగరాజు, కుమార్, బడే రమేష్, కొలిపాక సత్యనారాయణ, సి.డి రమేష్, జక్కుల సత్యనారాయణ, చిరంజీవి, రాజేశ్వరరావు, రాము, రవి, కొలుగురి శ్రీనివాస్,ఈశ్వర్, హరీష్, రామ్ సందీప్, రవి, హరి, శివ, రాజేష్, ప్రదీప్, కసర్ల సమ్మయ్య, కొలుగురి వెంకటస్వామి, బడే రమేష, వెంకటేశ్వర్లు,రాజేశ్వరరావు,రాజశేఖర్, రామారావు, మిత్రులు, శ్రేయోభిలాషులు రుద్రంపూర్, గౌతమ్ పూర్, ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు





•రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతోంది

•ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి

•రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణ

జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 7 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పోచమ్మని కొట్టినోడు కొసెల్లడు అని గ్రామదేవతలు అయిన మైసమ్మ, వేలుపమ్మ, పోచమ్మ గుళ్లు కూల్చివేసిన నేపథ్యంలో తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ సంఘటనకు సంబంధించిన కారకులను రామగుండం బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి తీవ్రంగా శపించారు. ఈ మేరకు శుక్రవారం గోదావరిఖని ఏరియాలో కూల్చిన ఆలయాలను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామదేవతల గుళ్లను కూల్చిన మూరు?లంతా మట్టి కొట్టుకుపోతారు అని అన్నారు. హిందూ మనోభావాలు దెబ్బతీసినోళ్లు భస్మం అయితారు అని తెలిపారు. రామగుండంలో ఔరంగజేబు పాలన సాగుతుందని తీవ్ర ఆరోపణలు చేశారు. సంఘటనకు ఎమ్మెల్యే నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు.ఏది ఏమైనా గ్రామదేవతల గుళ్లను కూల్చడం పిచ్చి తుగ్లక్ పని అని తెలియజేశారు...ఈ



కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య,జక్కన బాలు,బూడిద హర్ష,బండారి శ్యాం కుమార్,శిలారపు కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు...

## వింటేజ్ స్టైల్లో ప్రభాస్ ?

పాన్ ఇండియా హీరో ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' సినిమా కోసం రెబల్ స్టార్ అభిమానులు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు మారుతి రూపొందిస్తున్న ఈ హార్రర్ ఎంటర్టైనర్‌లో ప్రభాస్ వింటేజ్ స్టైల్లో కనిపించనున్నాడని ఇప్పటికే ఊహాగానాలు ఉన్నాయి. ఈ సినిమాను వచ్చే సంక్రాంతి కానుకగా జనవరి 9న విడుదల చేయాలని బృందం భావిస్తోంది. అయితే కొంతకాలంగా చిత్రానికి సంబంధించిన అప్డేట్స్ రాకపోవడంతో సినిమా మళ్లీ వాయిదా పడుతుందా అనే వార్తలు చక్కర్లు కొట్టాయి. కానీ మేకర్స్ వాటిని ఖండిస్తూ స్పష్టత ఇచ్చారు. సినిమా ఫస్ట్ కాపీ డిసెంబర్ 25 నాటికి రెడీ అవుతుందని, అలాగే అమెరికాలో గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుపుతున్నట్టు తెలిపారు. ఇప్పుడు అయితే వరుసగా అదిరిపోయే అప్డేట్స్ ఇవ్వడానికి టీమ్ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. మొదటగా,రాజాసాబ్ ఫస్ట్ సింగిల్ విడుదల కానుంది. తమన్ ఇప్పటికే ఒక మాస్ అండ్ మెలోడియస్ ట్రాక్‌ను కంపోజ్ చేసినట్టు తెలుస్తోంది. ఈ పాటను ఈ నెల మూడో వారంలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఆ తరువాత ప్రతి పది రోజులకు ఒక్కో సాంగ్ విడుదల చేస్తూ ప్రమోషన్స్‌ను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారు. అలాగే,న్యూ ఇయర్ స్పెషల్ గిఫ్ట్గా సినిమా ట్రైలర్ విడుదల చేయాలనే ఆలోచనలో మారుతి ఉన్నాడట. ఇందుకోసం ప్రత్యేకంగా ఇంపాక్ట్ కలిగించే పవర్‌ఫుల్ ట్రైలర్ కట్ సిద్ధం చేస్తున్నారు. ఈ ట్రైలర్‌తోనే సినిమా పై అంచనాలను మరింత ఉద్ధృతం చేయాలని టీమ్ భావిస్తోంది.క్రిస్మస్ సందర్భంగా అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్, ఆపై జనవరి మొదటి వారంలో తెలుగురాష్ట్రాలలో భారీ స్థాయి ప్రీ రిలీజ్ కార్యక్రమం ప్లాన్ చేస్తుండగా, సినిమా మాత్రం చెప్పినట్టే జనవరి 9న వరల్డ్ వైడ్గా థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధంగా ఉంది.



# హైదరాబాద్ అభివృద్ధికి ఆ ఇద్దరే అడ్డంకి

- బ్యాడ్ బ్రదర్స్ ఇద్దరూ అభివృద్ధికి మోకాలడ్డు
- ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ హయాంలోనే నగరాభివృద్ధి
- హైదరాబాద్‌ను డ్రగ్స్‌కు అడ్డాగా చేసిన కెటిఆర్
- నగరంలో 44 చెరువులను కబ్జా చేసిన బిఆర్ఎస్ నేతలు
- మూసీ పునరుద్ధరణ, మెట్రో పొగింపులకు కిషన్ రెడ్డి అడ్డు
- జూబ్లీహిల్స్‌లో బిజెపికి డిపాజిట్ కూడా రాదు
- ఎన్నిక ఏదైనా తానే రంగంలో ఉన్నట్లుగా భావిస్తా
- ఓట్లు వేసి గెలిపిస్తే నగరాభివృద్ధికి పెద్దపీట
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,నవంబరు7 రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే హైదరాబాద్ ఎక్కువగా అభివృద్ధి చెందిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి ఎపిలో 2004-2014 మధ్య కాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి అన్నది కనిపించిందన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓఆర్ఆర్, శంషాబాద్ విమానాశ్రయం, మెట్రో రైలు.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వమే తీసుకువచ్చిందన్నారు. 2014 నుంచి కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలోని భారత రాష్ట్ర సమితి.. రాష్ట్రానికి చేసింది శూన్యం. హైదరాబాద్‌లో ఎలాంటి అభివృద్ధి జరగలేదు. 2014లో రూ.16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. 2023లో కేసీఆర్ తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల్లో పెట్టి మళ్లీ కాంగ్రెస్‌కు అప్పగించారు. హైదరాబాద్‌కు యూపీఏ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్‌ను రద్దు చేసింది ఎవరని అన్నారు. ఐటీఐఆర్ కూడా మంజూరు చేసి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెంది ఉండేదని అన్నారు. వరదలు వచ్చి హైదరాబాద్ మునిగిపోతే కేంద్రం చిల్లిగవ్వ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రం నుంచి వరద సాయంగా రూపాయి కూడా తేలేదని అన్నారు. హైదరాబాద్‌లో 44 చెరువులను భారత రాష్ట్ర సమితి నేతలు కబ్జా చేశారు. అంబర్‌పేటలో బతుకమ్మకుంటను ఆ పార్టీ అంబర్‌పేట ఇన్‌ఛార్జి ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆక్రమించారు. చెరువుల్లోని కబ్జాలను తొలగించి పునరుద్ధరిస్తే.. దానిపై రాజకీయం చేస్తున్నారు. అహ్మదాబాద్‌లో సబర్మతి ప్రక్షాళన చేసుకున్నారు.. యూపీలో నది ప్రక్షాళన చేశారు. అహ్మదాబాద్‌లో కొత్త నగరం కట్టుకున్నారు.. తెలంగాణలో అడ్డుకుంటున్నారు. గతంలో కాంగ్రెస్ వల్లే నగరం అభివృద్ధి చెందింది. ఇప్పుడూ కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి పనులు జరుగుతాయి. అభివృద్ధి పనుల వల్ల పేదలకు నష్టం జరిగితే ఆదుకుంటాం. ఇళ్లు కోల్పోయిన పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. ప్రజలను ఓటు అడుగుతున్నా.. మీ ఓటు ద్వారా హైదరాబాద్‌ను అభివృద్ధి చేసుకుందాం అని సీఎం విజ్ఞప్తి చేశారు. భారత రాష్ట్ర సమితి హయాంలో కాళేశ్వరం, కమాండ్ కంట్రోల్ సెంటర్, సచివాలయం, ప్రగతి భవన్ నిర్మించారు. కుమారుడిని ముఖ్యమంత్రిని చేయాలని, వాస్తు సరిగా లేదని బాగున్న సచివాలయాన్ని కూలగొట్టి.. కొత్తది నిర్మించారు. పేద ప్రజలకు ఆ సచివాలయం వల్ల ఏమైనా ఉపయోగం ఉందా? కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా? అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు, మీడియా ప్రతినిధులపై నిఘా పెట్టేందుకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఎవరికీ అనుమతి లేని విలాసవంతమైన భవనాలు మాత్రమే నిర్మించారు. రైతు కోసమని కట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లకే కూలింది. పదేళ్లలో మెట్రో రైలును కొత్తగా కిలోమీటరు కూడా పొడిగించలేదు. మంజూరైన పాతబస్తీ మెట్రోను కూడా పక్కకు పెట్టారు. మెట్రో నిర్మించిన ఎల్ అండ్‌టీ నష్టాలకు కూడా భారత రాష్ట్ర సమితే కారణం అని సిఎం అన్నారు. 2047 నాటికి స్వాతంత్య్రం వచ్చి వందేళ్లు కావస్తోంది. భవిష్యత్ ప్రణాళికలు ఎలా ఉండాలో విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నాం. మెట్రో విస్తరణకు రూ.43వేల కోట్లతో ప్రణాళికలు కేంద్రానికి ఇచ్చాం. ఆనాడు హైదరాబాద్ అభివృద్ధి కోసం కొట్లాడిన శశిధర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డిని హైదరాబాద్ బ్రదర్స్ అనే వాళ్లు. నేడు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్న కిషన్‌రెడ్డి, కేటీఆర్‌ను బ్యాడ్ బ్రదర్స్ అంటున్నారు. వీరిద్దరూ కలిసి మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్‌సిటీని అడ్డుకుంటున్నారు. గోదావరి జలాలు 20 టీఎంసీలు హైదరాబాద్ నగరానికి తేవాలని ప్రయత్నిస్తుంటే అడ్డుకుంటున్నారు. హైదరాబాద్‌లో నిర్మించాలనుకున్న ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లకు అడ్డంకులు సృష్టిస్తున్నారు. 30 ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న కంటోన్మెంట్ నుంచి శామీర్‌పేట, మేడ్చల్‌కు ఎలివేటెడ్ కారిడార్లకు అప్రూవల్ తెచ్చి రూ.5వేల కోట్లతో పనులు ప్రారంభించాం.

# టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ

### తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశం

న్యూయార్క్,నవంబర్7 ప్రపంచంలో అత్యంత సంపన్నుల జాబితాలో ఎలాన్ మస్క్ తొలి స్థానంలో ఉన్నారు. ఆయన అపర కుబేరుడిగా నిలిచారు. ఈ క్రమంలో ఎలాన్ మస్క్ మరో ఘనత సాధించేందుకు సిద్ధమవుతున్నారు. టెస్లా సీఈవోకు ట్రిలియన్ డాలర్ల వేతన ప్యాకేజీ ఇచ్చేందుకు కంపెనీ వాటాదారులు అంగీకరించారు. దీంతో త్వరలోనే ప్రపంచంలో తొలి ట్రిలియనీర్‌గా మస్క్ చరిత్ర సృష్టించే అవకాశాలు కన్పిస్తున్నాయి. టెస్లా ఇప్పటికే భారత్‌లోనూ అడుగి డింది. టెస్లా కార్లకు ఇక్కడా గిరాకీ ఏర్పడింది. దీనికితోడు ఎగిరే కార్లను ప్రవేశ పెడతానని అన్నారు. గురువారం టెస్లా (కంపెనీ వార్షిక సమావేశం జరిగింది. ఈ క్రమంలో మస్క్‌కు భారీ ప్యాకేజీ ఇచ్చేందుకు 75 శాతం మందికి పైగా షేర్ హోల్డర్స్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్యాకేజీ ప్రకటన వెలువడిన అనంతరం మస్క్ ఆనందంలో మునిగిపోయారు.

# శ్రీచరణికి గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం

### భారీ నజరానా ప్రకటించిన ఏపీ ప్రభుత్వం



2025 వరల్డ్‌కప్‌లో విజయం సాధించిన జట్టులో ఉంటూ కీలక పాత్ర పోషించిన శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్‌లోకి గ్రాండ్ వెల్కం లభించింది. ఆమె ప్రతిభను మెచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు క్రీడాకారులు ఛాంపియన్‌లుగా మారి దేశానికి ఖ్యాతిని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం, రెండున్నర కోట్ల నగదు ఇవ్వాలని నిర్ణయించారు. 2025 వరల్డ్‌కప్‌లో విజయం సాధించిన జట్టులో ఉంటూ కీలక పాత్ర పోషించిన శ్రీచరణికి ఆంధ్రప్రదేశ్‌లోకి గ్రాండ్ వెల్కం లభించింది. ఆమె ప్రతిభను మెచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ నజరానా ప్రకటించింది. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని మరికొందరు క్రీడాకారులు ఛాంపియన్‌లుగా మారి దేశానికి ఖ్యాతిని తీసుకురావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం, రెండున్నర కోట్ల నగదు ఇవ్వాలని నిర్ణయించారు. ఉమెన్ వరల్డ్ కప్ విజయంలో ఆంధ్ర అమ్మాయి శ్రీచరణి కీలకపాత్ర పోషించటం రాష్ట్ర ప్రజలకు ఎంతో గర్వ కారణమని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ అభిప్రాయపడ్డారు. ఆమెకు స్వాగతం పలికేందుకు అభిమానులు కూడా ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్నారు. గన్నవరం నుంచి శ్రీచరణిని ఉండవల్లిలోని నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేష్ నివాసానికి తీసుకెళ్లారు. అక్కడ ఆమెకు అత్యున్నతస్థాయిలో గౌరవం లభించింది. ఆమె ప్రతిభను చంద్రబాబు, లోకేష్ కితాబు ఇచ్చారు.అనంతరం మంగళగిరి క్రికెట్ స్టేడియంలో ఏ.సి. ఏ ఆధ్వర్యంలో శ్రీ చరణి మీడియా సమావేశం నిర్వహించారు. " ఏసీఏ నాకు అన్ని విధాలుగా తోడుగా నిలిచింది. ప్రభుత్వం గ్రూప్ 1 జాబ్ ఇస్తామని సీఎం చెప్పారు. 2.5 కోట్ల నగదు , కడపలో స్థలం ఇస్తామని సీఎం చెప్పారు. మోడీతో సమావేశం జరిగినప్పుడు మరింత ముందుకు ఎలా వెళ్ళాలనే విషయం చెప్పారు." అని అన్నారు. అందరి అభిమానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు శ్రీచరణి. "నాకు కుటుంబం నుంచి చక్కటి ప్రోత్సాహం ఉంది.. మా మామ నన్ను క్రికెట్ ఆడిరచేవారు. నేను ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్‌లో శిక్షణ పొందాను. ఇది మొదటి అడుగు మాత్రమే. ముందు చాలా ఉంది. సీఎంను కలిసినప్పుడు చరణికి క్రికెట్‌పై మరింత దృష్టి పెట్టాలని చెప్పారని ఏసీఏ ప్రెసిడెంట్ కేశినేని శివనాథ్ తెలిపారు. "ఏసీఏ తరపున అన్ని సదుపాయాలు ఆటగాళ్లకు కల్పిస్తున్నాం. చరణి పేరుని విశాఖ స్టేడియంలో ఒక వింగ్‌కు పేరు పెడుతాం. మహిళా క్రికెటర్ అకాడమి త్వరలో ప్రారంభిస్తాం. మహిళా క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా అవార్డ్స్ కూడా ఇస్తాం." అని ప్రకటించారు.

# రాబిన్ ఉతప్ప మెరుపు ఇన్నింగ్స్




క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే మరో లీగ్, హాంగ్ కాంగ్ సిక్స్ 2025 టోర్నమెంట్ ఈ రోజు నుంచే మొదలైంది. ఈ టోర్నీలో భారత్-పాకిస్తాన్ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్ నువ్వా నేనా అన్నట్టు సాగింది. మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 86 పరుగుల భారీ స్కోరు చేసింది. అయితే, వర్షం కారణంగా మ్యాచ్‌కి అంతరాయం ఏర్పడటంతో, డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ద్వారా భారత్ జట్టు 2 పరుగుల స్వల్ప తేడాతో పాకిస్తాన్‌ను మరోసారి ఓడించి శు భారంభం చేసింది. హాంగ్ కాంగ్ సిక్స్ 2025 టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభమైంది. మాంగ్ కాక్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి భారత్ ముందుగా బ్యాటింగ్ చేసింది. భారత జట్టును రాబిన్ ఉతప్ప, భరత్ చిప్లి ఓపెనింగ్ చేశారు. వీరు కేవలం మొదటి 2 ఓవర్లలోనే 34 పరుగులు చేసి ధనాధన్ ఆరంభం అందించారు. రాబిన్ ఉతప్ప కేవలం 11 బంతుల్లో 28 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడి మూడో ఓవర్‌లో అవుట్ అయ్యాడు. అతని తర్వాత వచ్చిన స్టువర్ట్ బిన్నీ మొదటి బంతికే ఫోర్ కొట్టి, రెండో బంతికి అవుట్ అయ్యాడు. దినేష్ కార్తీక్ 6 బంతుల్లో 17 పరుగులు జోడించడంతో, భారత్ నిర్ణీత 6 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 86 పరుగుల భారీ స్కోరు సాధించింది. 87 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన పాకిస్తాన్ ఓపెనర్లు కూడా మంచి ఆరంభాన్ని ఇచ్చారు. పాకిస్తాన్ మొదటి ఓవర్‌లోనే 18 పరుగులు చేసింది. స్టువర్ట్ బిన్నీ బౌలింగ్ చేసిన రెండో ఓవర్‌లో కేవలం 7 పరుగులు మాత్రమే ఇచ్చి కట్టడి చేయగలిగారు. మూడో ఓవర్‌లో షాబాజ్ నదీమ్ 16 పరుగులు ఇచ్చాడు. పాకిస్తాన్ 3 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 41 పరుగులు చేసింది. సరిగ్గా అదే సమయంలో వర్షం రావడంతో మ్యాచ్‌కి అంతరాయం ఏర్పడింది.

# ప్రతీకా రావల్‌కు దక్కనున్న గౌరవం



2025 మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో భారత ఓపెనర్ ప్రతీకా రావల్ అద్భుతంగా రాణించింది. అయితే సెమీఫైనల్?కు ముందు బంగ్లాదేశ్?తో మ్యాచ్?లో గాయపడిన ప్రతీక జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. దీంతో ఫైనల్ మ్యాచ్ అనంతరం ప్రతీకకు వరల్డ్?కప్ విన్నర్ మెడల్ ఇవ్వలేదు. . ఫైనల్ మ్యాచ్ దాకా జట్టులో ఉన్నవాళ్లకే మెడల్ అందిస్తారు. ఈ కారణంగానే ప్రతీకకు మెడల్ అందలేదు. దీంతో నెటిజన్లు అసంతృప్తి చెందారు. టోర్నీ ఆసాంతం ఆడిన ప్లేయర్?కు మెడల్ ఇస్తే బాగుండేది అన్న వాదనలు వినిపించాయి. అయితే తనకు కూడా ఐసీసీ వరల్డ్?కప్? విన్నర్ మెడల్ రానున్నట్లు ప్రతీక తాజాగా ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది. ఐసీసీ ఛైర్మన్ జైషా చొరవతో తనకు మెడల్ లభించనున్నట్లు చెప్పింది. అలాగే ఇటీవల ప్రధాని మోదీతో మీటింగ్?లో తాను మెడల్ ధరించి కనిపించింది. దీంతో ఆమెకు మెడల్ వచ్చేసిందేమో అని అంతా అనుకున్నారు. కొంతమంది మాత్రం అది టీమ్?మేట్ అమన్?జోత్ కౌర్? మెడల్ అని పోస్టులు షేర్ చేశారు. కానీ, ఈ మెడల్ సపోర్టింగ్ స్టాఫ్ మెంబర్?ది అని ప్రతీక తాజా ఇంటర్వ్యూలో పేర్కొంది. 'ఈ విషయంలో ఛైర్మన్ జై షా చొరవ తీసుకున్నారు. నాకు మెడల్ తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు మా మేనేజర్?కు మెసేజ్ పంపారు. అలా ఎట్టకేలకు నేను నా మెడల్?ను పొందబోతున్నాను. ప్రస్తుతం సపోర్టింగ్ స్టాఫ్ మెడల్? ఇచ్చారు. ఈ మెడల్?ను తొలిసారి చూడగానే ఎమోషనల్ అయిపోయా, కళ్లలో నీళ్లు తిరిగాయి. నా మెడల్ రావడానికి కొంచెం టైమ్ పట్టొచ్చు. త్వరలోనే నేను దాన్ని అందుకుంటాను' అని ప్రతీకా రావల్ వెల్లడించింది.కాగా, ఈ టోర్నమెంట్?లో ప్రతీకా రావల్, స్మృతి మంధానతో కలిసి ఓపెనర్‌గా ఆడింది. ఆమె 6 ఇన్నింగ్స్‌లలోనే 1 సెంచరీ, 1 హాఫ్ సెంచరీ సహా 308 పరుగులు చేసింది. మొత్తం 37 ఫోర్లు, 4 సిక్సర్లు కొట్టింది. ఆమె అత్యధిక స్కోరు 122. దీంతో టోర్నమెంట్?లో అత్యధిక పరుగులు చేసిన నాలుగో బ్యాటర్?గా నిలిచింది. ఇక భారత్?లో స్మృతి తర్వాత ఎక్కువ పరుగులు బాదింది ప్రతీకనే. అయితే బంగ్లాదేశ్‌తో లీగ్ చివరి మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తుండగా మోకాలికి తీవ్ర గాయమైంది. దీంతో ఆమె జట్టుకు దూరమైంది. అయినా ఫైనల్? మ్యాచ్?కు ప్రతీక స్టేడియానికి వచ్చింది. డగౌట్? నుంచే టీమ్‌ఇండియా ప్లేయర్లను ప్రోత్సహించింది.రీసెంట్?గా దిల్లీలో మోదీను కలిసిన టీమ్‌ఇండియా జట్టులో ప్రతీక కూడా ఉంది. నడవలేని స్థితిలో ఉన్న ఆమె ప్రధాని దగ్గరకు వీల్ చైర్?లోనే వెళ్లింది. ఇక స్నాక్స్ టైమ్?లో ఆమె నడవలేదని గుర్తించిన మోదీ, స్వయంగా ఆమెకు ఫుడ్ అందించారు. ఇది అక్కడున్న వాళ్లందరినీ ఆకట్టుకుంది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది.

# చరిత్ర సృష్టించిన ఆర్చర్ శీతల్ దేవీ



ఒలింపిక్ మెడల్ విన్నర్, భారత స్టార్ పారా ఆర్చర్ శీతల్ దేవి కెరీర్‌లో మరో మైలురాయిని సాధించింది. ఇటీవల జాతీయ ట్రయల్స్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, జెడ్డాలో జరగనున్న ఆసియా కప్ స్టేజ్- 3 పోటీలకు శీతల్ ఎంపికైంది. అయితే ఈ పోటీలో ఆమె, శారీరకంగా ఫిట్? గా ఉన్న అథ్లెట్లను ఎదుర్కోనుండడం విశేషం. సౌదీ అరేబియా జెడ్డా వేదికగా వచ్చే నెలలో వివిధ ఈవెంట్లలో స్టేజ్- 3 పోటీలు జరగనున్నాయి. ఈ పోటీలకు శీతల్ దేవి, శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైంది. ఈ జట్టులో పారా అథ్లెట్ అయిన శీతల్ చోటు దక్కించుకోవడం చరిత్రాత్మకం. శారీరక సామర్థ్యం ఉన్న జూనియర్ జట్టుకు ఎంపికైన మొదటి భారతీయ పారా ఆర్చర్‌గా కూడా ఆమె ఘనత సాధించింది. ఈ మేరకు శీతల్ సోషల్ మీడియాలో ఆనందం వ్యక్తం చేసింది. "నేను విలు విద్య ప్రారంభించినప్పుడు, నాకు ఒక కల వచ్చింది. ఏదో ఒక రోజు నేను ఉత్తమ ఆర్చర్లతో పోటీ పడాలనుకున్నాను. నేను నా శాయశక్తులా ప్రయత్నించాను. కానీ, నేను నా కలను ఎప్పుడూ వదులుకోలేదు. ప్రతి ఓటమి నుంచి నేను పాఠాలు నేర్చుకున్నాను. ఫలితంగా ఈ రోజు నా కల నిజమైంది" అని శీతల్ దేవీ పోస్టులో రాసుకొచ్చింది. హరియాణాలోని సోనిపట్‌లో రీసెంట్?గా జరిగిన జాతీయ ఎంపిక ట్రయల్స్‌లో 18ఏళ్ల శీతల్ పోటీ పడింది. దాదాపు 60 మందికి పైగా ఉత్తమ ఆర్చర్లతో పోటీపడిన ఆమె మూడో స్థానం దక్కించుకుంది. అర్హత రౌండ్‌లో ఆమె మొత్తం 703 పాయింట్లు (352 ం 351) సాధించింది. 15.75 అదనపు పాయింట్లతో తేజల్ మొదటి స్థానం, వైదేహి జాదవ్ 15 పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచింది. 11.75 పాయింట్లతో శీతల్ మూడో స్థానంలో దక్కించుకుంది. మహారాష్ట్రకు చెందిన జ్ఞానేశ్వరి గాధే (11.5) నాలుగో స్థానంలో నిలిచింది.

# పాక్ పత్రిక ది ఫ్రాంటియర్ కథనాలు..ఆగ్రహం వ్యక్తం చేసిన రష్యా

మాస్కో,నవంబర్7 పాకిస్థాన్‌కు చెందిన పత్రికల తీరుపై మాస్కో మండిపడ్డది. వ్యతిరేక, అసత్య కథనాలు రాయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ది ఫ్రాంటియర్ పోస్టు అనే ఆంగ్ల భాషా దిన పత్రికపై రష్యా ఆగ్రహం వ్యక్తం చేసింది. మాస్కోకు వ్యతిరేకంగా ఈ పత్రిక కథనాలు ప్రచురిస్తోందని ఆరోపించింది. ఈ మేరకు పాక్‌లోని రష్యా రాయబార కార్యాలయం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. ది ఫ్రాంటియర్‌లో రష్యన్ వ్యతిరేక కథనాలను మేం గమనించాం. ఈ పత్రికకు సంబంధించిన ప్రధాన కార్యాలయం వాషింగ్టన్‌లో ఉన్నందున దీన్ని పాకిస్థానీ అని పిలువలేము. పత్రిక తన సంపాదకీయంలో నిరంతరం రష్యా విదేశాంగ విధానం, నాయకత్వాన్ని విమర్శిస్తూ కథనాలు ప్రచురిస్తుందని పేర్కొంది. ఇతర దేశాల అజెండాపై కథనాలను ఎంపిక చేసే విషయంపై అమెరికనైజ్డ్ బృందం బాధ్యత వహిస్తుందని.. అది రష్యా విదేశాంగ విధానాలకు, అధ్యక్షుడు పుతిన్ విమర్శకులకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఆరోపించింది. తమ దేశానికి సానుకూలంగా ఉండే ఒక్క కథనం కూడా ఈ పత్రికలో రాలేదని పేర్కొంది. అఎ÷-గాన్ వార్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే ఈ వార్తా పత్రిక.. మాస్కో ఫార్మాట్ ఆఫ్ కన్సల్టేషన్స్‌ను పూర్తిగా విస్మరించడం గమనార్హం అని వెల్లడించింది. ఈ సందర్భంగా యూఎస్‌కు చెందిన ఫ్రాంటియర్ పత్రిక జర్నలిస్టులు.. రష్యా ఆర్థిక పతనం అంచున ఉన్న దుర్భల దేశంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించింది. తమ దేశ ఆర్థికవ్యవస్థను సమర్థించింది. ఏ దేశ చరిత్రలోనూ ఇంతకుముందు లేనివిధంగా.. బయట ఒత్తిళ్లు ఎదుర్కొంటున్నా తమ ఆర్థికవ్యవస్థ స్థిరమైన పురోగతిలో ఉందని వెల్లడించింది. 2024లో రష్యా జీడీపీ 4.1 శాతం పెరిగిందని పేర్కొంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609